


# పోరు తెలంగాణ
## డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 బుధవారం 23-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

## జకార్తాలో మోదీకి అరుదైన గౌరవం

స్వయంగా వచ్చి ఆహ్వానించిన ఇండోనేషియా అధ్యక్షుడు



- ఇండోనేషియాకు చేరిన ప్రధాని మోదీ
- స్వయంగా వచ్చి ఆహ్వానించిన అధ్యక్షుడు ప్రబోవో
- యుద్ధ విమానాలతో మోదీ విమానానికి ఎస్కార్ట్
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు
- ప్రంబనన్ ఆలయ సముదాయం సందర్శించనున్న మోదీ

మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఇండోనేషియా రాజధాని జకార్తాకు చేరుకున్నారు. రెండు రోజుల - మిగతా 2 లో

## మెలోనీపై ట్రంప్ విచిత్రమైన మీమ్ ఆమె నుంచి రక్షణ కావాలంటూ పోస్ట్!

- ★ఇటలీ ప్రధాని మెలోనీని టార్గెట్ చేస్తూ ట్రంప్ మీమ్ పోస్ట్
- ★ఆమె నుంచి తనకు 'రెస్ట్రెయినింగ్ ఆర్డర్' కావాలంటూ సంచలన వ్యాఖ్య
- ★జీ7 సదస్సులో ఫొటో కోసం మెలోనీ బతిమాలారని ట్రంప్ ఆరోపణ
- ★ట్రంప్ వ్యాఖ్యలు కల్పితమన్న మెలోనీ.. ఇటలీ ఎవరినీ బతిమాలదని స్పష్టీకరణ
- ★నాటో సదస్సులో భేటీ కానున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య పెరిగిన ఉద్రిక్తత



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య మాటల యుద్ధం మరింత తీవ్ర స్థాయికి చేరింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటున్న సంకేతాల నడుమ, ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో మెలోనీని ఉద్దేశించి ఒక విచిత్రమైన మీమ్ పోస్ట్ - మిగతా 2 లో

## బీజేపీ నేతలు రాముడి హుండీలోని సొమ్మును కూడా లూటీ చేశారు



- ●అయోధ్య రామ మందిర విరాళాల సేకరణలో భారీ అవినీతి జరిగిందన్న పొన్నం ప్రభాకర్
- ●ఈ స్కామ్ కు మోదీ, అమిత్ షా, యోగి బాధ్యత వహించాలని డిమాండ్
- ●దేశ ప్రజలకు బీజేపీ క్షమాపణలు చెప్పాలన్న పొన్నం

అయోధ్య రామ మందిర విరాళాల సేకరణలో కోట్ల రూపాయల భారీ అవినీతి జరిగిందంటూ - మిగతా 2 లో

## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు



- కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయన్న రాంచందర్ రావు
- జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టలేదని విమర్శ
- హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని మండిపాటు

జనసంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను హైదరాబాద్ లోని - మిగతా 2 లో

# అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

- పర్యాటక రంగంపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష
- తెలంగాణను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం
- తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
- వికారాబాద్, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి
- మరిన్ని ఎకో పార్కులు, ఫ్యూచర్ సిటీలో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు
- పురానాపూల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన



2లో

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి

# తమిళనాడు రాజకీయాల్లో ప్రకంపనలు

- టీవీకే ప్రభుత్వంపై గవర్నర్‌కు డీఎంకే, అన్నాడీఎంకే, బీజేపీ ఫిర్యాదు!
- పోలీసులను దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు
- క్యాబినెట్ భేటీల్లో అనధికార వ్యక్తుల ప్రమేయం ఉందని ఆరోపణ
- సీఎం విజయ్‌పై ఎఫ్ఐఆర్ నమోదుకు డిమాండ్
- ప్రత్యేక సలహాదారులని స్పష్టం చేసిన టీవీకే



2లో

తమిళనాడులోని అధికార టీవీకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు మూకుమ్మడిగా తిరుగుబావుటా ఎగురవేశాయి. రాష్ట్రంలో ఎమ్మెల్యేల బేరసారాలు, ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం, క్యాబినెట్ సమావేశాల్లో అనధికార వ్యక్తుల ప్రమేయంపై జోక్యం చేసుకోవాలంటూ ప్రతిపక్షాలైన డీఎంకే, అన్నాడీఎంకే, బీజేపీ నేతలు శనివారం విడివిడిగా రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. డీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ఎస్ భారతి నేతృత్వంలోని ప్రతినిధి బృందం గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించింది. పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్టులు చేయడం, వేధింపులకు గురిచేయడం, పార్టీ మారేలా ఒత్తిడి తేవడం వంటి చర్యలకు అధికార పక్షం పాల్పడుతోందని ఆరోపించారు. అనంతరం ఆర్ఎస్ భారతి

## రామమందిరం ట్రస్ట్‌లో కీలక మార్పుల

చంపత్‌రాయ్ స్థానంలో కృష్ణమోహన్!



- రామమందిరం ట్రస్ట్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియామకం
- చంపత్‌రాయ్ రాజీనామాకు ట్రస్ట్ ఆమోదం
- విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో మార్పులు
- అనిల్ మిశ్రా రాజీనామా కూడా ఆమోదం
- ఎస్ఐటీ నివేదిక, ఆలయ పాలనపై ట్రస్ట్ సమావేశంలో చర్చ

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విరాళాల లెక్కింపు - మిగతా 2 లో

## ముఖ్యమంత్రి ఆఫీసు ఉండే ఫ్లోర్ కు భోజనం కట్

రెండేళ్లుగా బిల్లులు చెల్లించని ప్రభుత్వం!



- సెక్రటేరియట్ తెలంగాణ సచివాలయంలో నిలిచిపోయిన క్యాటరింగ్ సేవలు
- సీఎం, సీఎస్ కార్యాలయాలు ఉండే ఆరో ఫ్లోర్ కు అల్పాహారం, భోజనం సరఫరా బంద్
- దాదాపు రెండేళ్లుగా కాంట్రాక్టర్‌కు కోట్లలో బిల్లులు పెండింగ్
- బకాయిలు చెల్లించకపోవడంతో చేతులెత్తేసిన క్యాటరింగ్ నిర్వాహకుడు

తెలంగాణ సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ఉండే ఫ్లోర్ కు - మిగతా 2 లో

## నా బిడ్డ మరణాన్ని వాడుకున్నారు

పవన్ కల్యాణ్ పై పోలీసులకు సుగాలి ప్రీతి తల్లి ఫిర్యాదు



- ★పవన్ కల్యాణ్‌పై గన్నవరం పోలీస్ స్టేషన్‌లో పార్వతీ దేవి ఫిర్యాదు
- ★తమకు నమ్మక ద్రోహం చేశారన్న పార్వతీ దేవి
- ★న్యాయం అడిగితే జనసేన కార్యకర్తలతో దాడులు చేయిస్తున్నారని ఆరోపణ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై సుగాలి ప్రీతి తల్లి పార్వతీ దేవి గన్నవరం పోలీస్ స్టేషన్‌లో - మిగతా 2 లో

## ఏపీలో మైక్రో ఎల్ఈడీ హబ్ కొరియా సంస్థకు మంత్రి లోకేశ్ ప్రతిపాదన



- ❖కొరియా పర్యటనలో సాఫ్ట్-ఈపీఐ సంస్థ సీఈవోతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ❖ఏపీలో మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ❖తిరుపతి ఐఐటీ సహకారంతో ప్రత్యేక శిక్షణా అకాడమీ ఏర్పాటుకు ప్రతిపాదన
- ❖ఏటా 500 మంది టెక్నీషియన్లకు శిక్షణ ఇవ్వాలని సూచన
- ❖ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న సాఫ్ట్-ఈపీఐ యాజమాన్యం

ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్, డిస్‌ప్లే తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర - మిగతా 2 లో

## వి-శాఖలో 'బే సిటీ'.. అమరావతి

# తిరుపతిలో స్పోర్ట్స్ సిటీలు

అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

- విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధిపై సమీక్ష
- ఏపీ సమగ్రాభివృద్ధికి త్రైపాక్షిక వ్యూహం
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళిక
- 6 నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ఆదేశం
- మూడు రీజియన్లలో ప్రైవేట్ భాగస్వామ్యంతో స్పోర్ట్స్ సిటీల ఏర్పాటు
- 51.88 చ.కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధికి కార్యాచరణ



2లో

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ, అమరావతి,

# నా బిడ్డ మరణాన్ని వాడుకున్నారు

మొదటిపేజీ తరువాయి - ఫిర్యాదు చేయడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. తన కుమార్తె మరణాన్ని పవన్ కల్యాణ్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుని, తమకు నమ్మక ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. పవన్‌పై చీటింగ్, నమ్మకద్రోహం, నిందితులతో కుమ్మక్కవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే తొలి సంతకం సుగాలి ప్రీతి కేసు విచారణ ఫైలుపైనే చేస్తానన్న పవన్, ఇప్పుడు మాట మార్చారని పార్వతీ దేవి ఆవేదన వ్యక్తం చేశారు. ఆధారాలు, డీఎన్ఏ లేవంటూ నిందితులకు క్లీన్ చిట్ ఇచ్చేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. న్యాయం అడిగితే జనసేన కార్యకర్తలను ఉసిగొల్పి తనపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. 2017లో కర్నూలులోని ఓ ప్రైవేట్ స్కూల్లో సుగాలి ప్రీతి అనుమానాస్పద స్థితిలో మరణించగా, కరెస్పాండెంట్ కుమారులు ఆమెపై అత్యాచారం చేసి చంపేశారని తల్లిదండ్రులు పోరాడుతున్నారు. గతంలో పవన్ కల్యాణ్ వీరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ తనకు న్యాయం జరగకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన పార్వతీ దేవి.. డిప్యూటీ సీఎంపైనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించారు.

# బీజేపీ నేతలు రాముడి హుండీలోని సొమ్మును కూడా లూటీ చేశారు

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఎదుగుదల కోసం దేవుడిని వాడుకోవడంలో బీజేపీ పరాకాష్ఠకు చేరిందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు తమ స్తోమతకు తగినట్లుగా రామయ్య గుడి కోసం విరాళాలు ఇస్తే, కమలం పార్టీ నేతలు ఆ సొమ్మును కూడా వదలకుండా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. "బీజేపీ నాయకులు శ్రీరాముడి పేరును, అక్షింతలను అడ్డం పెట్టుకుని ఇళ్ల వెంట తిరిగి విరాళాలు వసూలు చేశారు. తీరా చూస్తే ఆ నిధుల్లోనే కోట్లాది రూపాయల అవినీతికి తెరలేపారు. దేవుడి హుండీలోని సొమ్మును సైతం లూటీ చేయడం దేశ ప్రజలందరినీ అవమానించడమే" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతల అసలు రంగును, వారి అవినీతి అక్రమాలను అక్కడి స్థానిక ప్రజలు ముందే గుర్తించారని... అందుకే అయోధ్య పరిధిలోని లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థిని అక్కడి ఓటర్లు ఓడించి బుద్ధి చెప్పారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. భక్తి వేరు, రాజకీయం వేరని స్పష్టం చేసిన మంత్రి... ఈ విరాళాల కుంభకోణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లదే పూర్తి బాధ్యతని అన్నారు. దేవుడి పేరుతో సాగించిన ఈ పెద్ద స్కాంపై బీజేపీ తక్షణమే స్పందించాలని, దేశ ప్రజలందరికీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తి ముసుగులో రాజకీయ వ్యాపారం చేసే శక్తులను ప్రజలు ఇకనైనా గుర్తించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు

మొదటిపేజీ తరువాయి - బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తదితర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆ అవినీతిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. మరోవైపు హైడ్రా కూల్చివేతల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని... ఎంఐఎం నేతలకు చెందిన ఫాతిమా విద్యాసంస్థల అక్రమ కట్టడాలపై కోర్టులు తప్పుబట్టినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ వల్లే ఈ పక్షపాతమని... హైడ్రా అందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలని, లేనిపక్షంలో విపక్షాల అక్రమాలపై రాష్ట్రవ్యాప్త పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

# అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి - బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తిస్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యమిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూములను 'ఎకో టూరిజం' కింద అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. పాతబస్తీలోని చారిత్రక పురానాపూల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే అక్కడి ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని అధికారులకు తెలిపారు.

# తమిళనాడు రాజకీయాల్లో ప్రకంపనలు



మొదటిపేజీ తరువాయి - మాట్లాడుతూ.. ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం లేని జాన్, విష్ణురెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు మంత్రుల కంటే ఎక్కువ అధికారాన్ని చెలాయిస్తున్నారని మండిపడ్డారు. వారు ఉన్నత స్థాయి ప్రభుత్వ సమావేశాల్లో పాల్గొంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని, ఇలాంటి దుస్థితి తమిళనాడులో ఎప్పుడూ లేదని అన్నారు. తిరుచెందూర్ ఎమ్మెల్యే అనితా ఆర్ రాధాకృష్ణన్ సహా డీఎంకే ఎమ్మెల్యేలను భయభ్రాంతులకు గురిచేసి, డబ్బు ఆశ చూపి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, ముఖ్యమంత్రి విజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో ఆ ఎమ్మెల్యేను అరెస్ట్ చేయడం రాజకీయ కక్షసాధింపేనని ఆరోపించారు. అంతేకాకుండా, ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నిస్తున్న సీఎం విజయ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని గవర్నర్‌ను డీఎంకే కోరింది. ఇద్దరు డీఎంకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేసేలా విజయ్ స్వయంగా ఒప్పించే ప్రయత్నం చేశారని, రాబోయే ఉపఎన్నికల్లో పోటీ చేసేందుకు వారికి ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం హామీ ఇచ్చారని ఎండీఎంకే జనరల్ సెక్రటరీ వైకో చేసిన బహిరంగ ప్రకటనల ఆధారంగా డీఎంకే ఈ ఫిర్యాదు చేసింది. మరోవైపు అన్నాడీఎంకే కూడా గవర్నర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ.. ఎమ్మెల్యేల రాజీనామాల వెనుక ఉన్న అదృశ్య హస్తంపైనా, క్యాబినెట్ భేటీల్లో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయంపై రాజ్యాంగంలోని ఆర్టికల్ 167ను ఉపయోగించి ప్రభుత్వం నుంచి వివరణ కోరాలని విజ్ఞప్తి చేసింది. బీజేపీ సైతం గవర్నర్‌ను కలిసి ప్రోటోకాల్‌ను ఉల్లంఘించి క్యాబినెట్ సమావేశానికి హాజరైన జాన్ ఆరోగ్యసామి, విష్ణురెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. దీనితో పాటు బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలపై ఉన్నత విద్యాశాఖ మంత్రి పి.విశ్వనాథన్‌పై విచారణ జరపాలని కోరింది. అయితే ఈ ఆరోపణలను అధికార టీవీకే పార్టీ తీవ్రంగా ఖండించింది. జాన్ ఆరోగ్యసామి, విష్ణురెడ్డిలను ముఖ్యమంత్రికి ప్రత్యేక సలహాదారులుగా నియమించామని, కాబట్టి వారు ప్రైవేట్ వ్యక్తులు కారని అధికార పక్షం స్పష్టం చేసింది. దీనిపై గవర్నర్ అర్లేకర్ స్పందిస్తూ.. ప్రజాస్వామ్య సంస్థలను కాపాడేందుకు తక్షణ రాజ్యాంగపరమైన జోక్యం, స్వతంత్ర విచారణ, తగిన చర్యలు తీసుకోవాలని డీఎంకే వినతిపత్రంలో కోరినట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు.

# విశాఖలో 'బే సిటీ'.. అమరావతి, తిరుపతిలో స్పోర్ట్స్ సిటీలు

మొదటిపేజీ తరువాయి - తిరుపతి కేంద్రాలుగా ఏర్పాటు చేసిన మూడు ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధిపై సోమవారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉద్యాన పంటలతో కడప జిల్లా లింగాల మండలం సాధించిన అద్భుత ప్రగతిని స్ఫూర్తిగా తీసుకుని, మొత్తం రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతాలను తలదన్నేలా, లింగాల మండలంలో ప్రజల తలసరి ఆదాయం రూ. 7.30 లక్షలుగా ఉండటం ఉద్యాన పంటల సత్తాకు నిదర్శనమని సీఎం అన్నారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ (టీఈఆర్) అభివృద్ధికి హార్టికల్చర్ ఒక గ్రోత్ ఇంజిన్‌గా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలో 25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలని ఆదేశించారు.

### ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్‌లు

విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఇప్పటికే ఆవిష్కరించగా, రాబోయే ఆరు నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్లకు కూడా మాస్టర్ ప్లాన్‌లు సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ ముసాయిదా ప్రణాళికలను ప్రజలు, ప్రజాప్రతినిధుల ముందు ఉంచి, వారి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే తుదిరూపు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి జిల్లాకు రెండు నెలల్లోగా 'డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్' రూపొందించాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ఉన్న వనరులు, అవకాశాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు నిర్దేశించారు.

### 'వైజాగ్ బే సిటీ'.. పర్యాటక సర్క్యూట్‌లు

విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో 51.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ'ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తీరప్రాంత పర్యాటకం, గ్లోబల్ బిజినెస్-ఇన్నోవేషన్, గ్లోబల్ టాలెంట్-ఎలైట్ లివింగ్ అనే మూడు మూలస్తంభాలపై ఈ నగరాన్ని నిర్మించాలని సూచించారు. ఇక్కడ 3,291 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. రాబోయే మూడు నెలల్లో విశాఖలో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, హోటళ్లు, ఐటీ ప్రాజెక్టులు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. అరకు-పాడేరు-విశాఖను ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని, సూర్యలంక బీచ్‌కు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

### అమరావతి, తిరుపతి రీజియన్ల అభివృద్ధి

రాష్ట్ర జనాభాలో 32 శాతం, భౌగోళికంగా 33 శాతం విస్తరించి ఉన్న అమరావతి ఎకనామిక్ రీజియన్ (ఏఈఆర్) అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. మొత్తం 9 జిల్లాల పరిధిలోని ఈ రీజియన్‌లో ఆక్వా, పామాయిల్, కోకో ఉత్పత్తులతో పాటు కొల్లేరు సరస్సును అభివృద్ధికి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. మరోవైపు, విశాఖ, అమరావతి రీజియన్లతో పోటీపడేలా తిరుపతి ఎకనామిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఖనిజ సంపద, పుణ్యక్షేత్రాలు, విద్యాసంస్థలు, పర్యాటక ప్రాంతాలతో టీఈఆర్‌కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయన్నారు. శ్రీసిటీ, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, పునరుత్పాదక ఇంధనం, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ఈ ప్రాంతం స్వర్గధామం కావాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో టీఈఆర్ వాటాను 0.90 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మూడు రీజియన్ల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, మూడు రీజియన్ల ప్రత్యేక అధికారులు ముఖేష్ కుమార్ మీనా, సురేశ్ కుమార్, యువరాజ్ పాల్గొన్నారు.

# ఏపీలో మైక్రో ఎల్‌ఈడీ హబ్

మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్, సియోల్‌లో ప్రముఖ సెమీకండక్టర్ మెటీరియల్ తయారీ సంస్థ సాఫ్ట్-ఈపీఐ (Soft-Epi) ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, మైక్రో ఎల్‌ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన సంస్థను ఆహ్వానించారు. సాఫ్ట్-ఈపీఐ సీఈవో సుంగ్ మిన్ హ్వాంగ్, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్-సుంగ్ చోలతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో డిస్‌ప్లే తయారీ పరిశ్రమకు ఉన్న అపార అవకాశాలను వివరించారు. భారత్‌లోని ఇతర కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుని, డిస్‌ప్లే తయారీదారుల కోసం ఏపీలో ఒక ప్రత్యేక మైక్రో ఎల్‌ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్‌ను స్థాపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని లోకేశ్ పేర్కొన్నారు. అంతేగాక రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతూ మంత్రి లోకేశ్ మరో కీలక ప్రతిపాదనను వారి ముందుంచారు. తిరుపతి ఐఐటీ సహకారంతో రాష్ట్రంలో ఒక అడ్వాన్స్‌డ్ ఎపిటాక్సీ సెంటర్‌ను నెలకొల్పాలని సూచించారు. దీంతో పాటు ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో 'సాఫ్ట్-ఈపీఐ అకాడమీ'ని ఏర్పాటు చేసి GaN ఎపిటాక్సీ, ఎంఓసీవీడీ, మైక్రో ఎల్‌ఈడీ వంటి అత్యాధునిక సాంకేతికతలపై ఏటా 500 మంది స్థానిక టెక్నీషియన్లకు శిక్షణ ఇవ్వాలని కోరారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై సాఫ్ట్-ఈపీఐ సీఈవో సుంగ్ మిన్ హ్వాంగ్ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ దక్షిణ కొరియా కేంద్రంగా 4ఇంచ్ ఎపివేఫర్లు, మైక్రో-ఎల్‌ఈడీ ఉత్పత్తులను తయారుచేసి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తోందని వివరించారు. ప్రస్తుతం భారత్‌లో తమకు ప్రత్యక్ష తయారీ కార్యకలాపాలు లేవని, అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుంచిన ఆకర్షణీయమైన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్ ప్రణాళికపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ భేటీతో ఏపీకి మరో భారీ ఎలక్ట్రానిక్స్ పెట్టుబడిని ఆకర్షించే దిశగా కీలక ముందడుగు పడినట్లయింది.

# జకార్తాలో మోదీకి అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి - పర్యటన కోసం అక్కడి చేరుకున్న ఆయనకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో స్వయంగా విమానాశ్రయానికి వచ్చి స్వాగతం పలకడం విశేషం. ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు ప్రతీకగా ఈ ప్రత్యేక ఆతిథ్యాన్ని భావిస్తున్నారు. భారత ప్రధాని ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం ఇండోనేషియా గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్ చేశాయి. జకార్తా విమానాశ్రయంలో సంప్రదాయ ఇండోనేషియా నృత్య ప్రదర్శనలతో మోదీకి ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ పర్యటనలో మోదీ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, వాణిజ్యం, రక్షణ, సముద్ర భద్రత, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. పర్యటనకు ముందు విడుదల చేసిన ప్రకటనలో 2018లో భారత్-ఇండోనేషియా సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చేశామని మోదీ గుర్తు చేశారు. ఈ భాగస్వామ్యం తర్వాత తన తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదేనని పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రబోవో పర్యటనకు కొనసాగింపుగానే ఈ భేటీ జరుగుతోందని తెలిపారు. ఇండోనేషియాలోని భారతీయ ప్రవాసులతో మోదీ సమావేశం కానున్నారు. అలాగే ప్రబోవోతో కలిసి యోగ్యకర్తలోని ప్రసిద్ధ ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఈ ఆలయం భారత్-ఇండోనేషియా సాంస్కృతిక బంధానికి ప్రతీకగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో సహకారం మరింత బలపడింది. బ్రహ్మోస్ క్షిపణుల విక్రయం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, సైనిక శిక్షణ, రక్షణ పరిశ్రమల్లో భాగస్వామ్యం విస్తరిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్-ఇండోనేషియా ద్వైపాక్షిక వాణిజ్యం 24.78 బిలియన్ డాలర్లకు చేరగా, 130కి పైగా భారత కంపెనీలు ఇండోనేషియాలో పెట్టుబడులు పెట్టాయి. ఇండోనేషియా పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించనున్నారు.

## మెలోనీపై ట్రంప్ విచిత్రమైన మీమ్ ఆమె నుంచి రక్షణ కావాలంటూ పోస్ట్!

మొదటిపేజీ తరువాయి - చేయడం సంచలనం సృష్టిస్తోంది. మెలోనీ తనపై అభిమానంతో ఉన్నట్టుగా చిత్రీకరించిన ఒక ఎడిటెడ్ ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. "ఆమె నుంచి నాకు రెస్ట్రెయినింగ్ ఆర్డర్ కావాలి" అంటూ వ్యాఖ్యానించారు. ఈ పరిణామం ఇద్దరు నేతల మధ్య విభేదాలను బహిర్గతం చేసింది. టర్కీలో నాటో దేశాధినేతల సదస్సు జరగనున్న నేపథ్యంలో ఈ పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సదస్సులో ట్రంప్, మెలోనీ ముఖాముఖి భేటీ అయ్యే అవకాశం ఉంది. ట్రంప్ ఆదివారం చేసిన పోస్టులలో ఇది ఒకటి. ఇదే క్రమంలో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ఆయన భార్య మిషెల్ ఒబామాల నకిలీ చిత్రాన్ని కూడా ఆయన పంచుకున్నారు.

### వివాదానికి దారి తీసిన జీ7 సదస్సు

గత వారం జరిగిన జీ7 సదస్సులో ఈ ఇద్దరు నేతల మధ్య వివాదం మొదలైంది. తనతో ఒక ఫొటో దిగేందుకు మెలోనీ పదేపదే అడిగారని, దాదాపు బతిమాలినట్టుగా ప్రవర్తించారని ట్రంప్ ఆరోపించారు. అంతేకాకుండా ఇంధనం, వలసల విషయంలో ఐరోపా దేశాలు పూర్తిగా తప్పుడు విధానాలు అవలంబిస్తున్నాయని, ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఐరోపా భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇటలీ తీవ్రంగా స్పందించింది. ఇటలీ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజానీ, నిరసనగా తన వాషింగ్టన్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ట్రంప్ ఆరోపణలను జార్జియా మెలోనీ తీవ్రంగా ఖండించారు. "అవి పూర్తిగా కల్పితమైన ఆరోపణలు. ఇటలీ, నేను ఎప్పుడూ, ఎవరినీ బతిమాలం" అని ఆమె స్పష్టం చేశారు. "నేను అమెరికాకు వ్యతిరేకిని కాదు. పశ్చిమ దేశాలన్నీ ఐక్యంగా ఉంటేనే బలంగా ఉంటాయని నమ్మే వ్యక్తిని. అయితే, బలమైన సంబంధాలు నిక్కచ్చిగా మాట్లాడటంపై ఆధారపడి ఉంటాయి. నేను నిక్కచ్చైన వ్యక్తిని" అని మెలోనీ ఇటాలియన్ న్యూస్ ఏజెన్సీ అడ్న్‌క్రోనోస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ వ్యక్తిగత ఆరోపణల వెనుక ఇతర భౌగోళిక రాజకీయ కారణాలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా చేపడుతున్న చర్యలకు మద్దతిచ్చే విషయంలో ఇటలీ విముఖత చూపడం కూడా ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడానికి ఒక కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జరగబోయే నాటో సదస్సులో ట్రంప్, మెలోనీల సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రామమందిరం ట్రస్ట్‌లో కీలక మార్పుల

మొదటిపేజీ తరువాయి - సిబ్బంది చేసిన దొంగతనం (చందా చోరీ) ఆరోపణల నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా సమర్పించిన రాజీనామాలను ట్రస్ట్ ఆమోదించింది. సోమవారం జరిగిన సుదీర్ఘ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాత్కాలిక జనరల్ సెక్రటరీగా కృష్ణ మోహన్‌ను నియమించారు. సమావేశం అనంతరం ట్రస్ట్ కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి మీడియాతో వివరాలు వెల్లడించారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను బాధ్యతల నుంచి తప్పించామని, కొత్త సభ్యుడైన కృష్ణ మోహన్‌కు తాత్కాలిక బాధ్యతలు అప్పగించామని తెలిపారు. విరాళాల దొంగతనం ఘటన యావత్ ట్రస్టును, రామ భక్తులను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "దొంగతనం కేసులో నిందితులను అరెస్ట్ చేసి శిక్షించే వరకు పదవిలో కొనసాగడం సరికాదని భావించి చంపత్ రాయ్ స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నారు" అని గోవింద్ దేవ్ గిరి వివరించారు. ట్రస్ట్ నిబంధనల ప్రకారం, ఎవరైనా అధికారి రాజీనామా సమర్పిస్తే తక్షణమే ఆమోదించాలని సీనియర్ ట్రస్టీ కె. పరాశరన్ స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాతిపదికనే వారిద్దరి రాజీనామాలను ఆమోదించినట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ ఏర్పాటు నుంచి ఆలయ నిర్మాణంలో చంపత్ రాయ్ పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆలయం నుంచి చారిత్రక వస్తువులు మాయమయ్యాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. సుమారు 2,800 చారిత్రక వస్తువులకు సంబంధించిన రికార్డులు తమ వద్ద భద్రంగా ఉన్నాయని, అవసరమైతే వాటిని బయటపెడతామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా, జూలై 22న ట్రస్ట్ మరోసారి సమావేశమై సిట్ నివేదికపై చర్చించనుంది.

# ముఖ్యమంత్రి ఆఫీసు ఉండే ఫ్లోర్ కు భోజనం కట్



మొదటిపేజీ తరువాయి - క్యాటరింగ్ సేవలు నిలిచిపోయాయి. గత రెండేళ్లుగా కాంట్రాక్టర్‌కు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో ఆయన సరఫరాను నిలిపివేశారు. ఈ పరిణామంతో సచివాలయంలోని ఉన్నతాధికారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయంలోని ఆరో అంతస్తులో ఉండే ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కార్యాలయాల సిబ్బంది పాటు ఇతర ఉన్నతాధికారులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఫలహారాలు అందించే సేవలకు అంతరాయం ఏర్పడింది. పేరుకుపోయిన బకాయిలను కనీసం వాయిదాల పద్ధతిలోనైనా విడుదల చేయాలని కాంట్రాక్టర్ పలుమార్లు విన్నవించినప్పటికీ, అధికారులు స్పందించకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ బకాయిలు కోట్ల రూపాయల్లో ఉండటంతో ముడిసరుకులు కొనుగోలు, సిబ్బంది జీతాల చెల్లింపు భారంగా మారి కాంట్రాక్టర్ చేతులెత్తేసినట్లు సమాచారం. రాష్ట్రంలో వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్న ఆందోళనల నడుమ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశమైంది. ఇటీవల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వంటి సీనియర్ నేతల హామీతో కాంట్రాక్టర్లు తమ నిరసనలను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయానికే ఆహార సరఫరా నిలిచిపోవడం గమనార్హం.

## ఫేక్ సీఐఏ ఏజెంట్‌గా ఫోజులు.. ఇండోనేషియాలో భారత వ్యాపారి రక్షణ డీల్స్!

**సీఐఏ ఏజెంట్‌గా నమ్మించి ఇండోనేషియాలో రక్షణ ఒప్పందాలకు యత్నం**

**భారత సంతతి వ్యాపారి గౌరవ్ శ్రీవాస్తవపై సంచలన ఆరోపణలు**

**ఇండోనేషియా అధ్యక్షుడితో సన్నిహితంగా ఉండి బిలియన్ డాలర్ల డీల్స్ కు ప్లాన్**

**వ్యాపార భాగస్వామి కోర్టులో దావా వేయడంతో బయటపడ్డ వ్యవహారం**



భారత సంతతికి చెందిన గౌరవ్ శ్రీవాస్తవ అనే వ్యాపారి, తాను అమెరికా గూఢచార సంస్థ సీఐఏ (సీఐఏ) ఏజెంట్‌నని నమ్మించి, ఇండోనేషియాలో బిలియన్ డాలర్ల విలువైన రక్షణ ఒప్పందాలను దక్కించుకోవడానికి ప్రయత్నించినట్లు సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. 'ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' (ఓసీసీఆర్పీ), 'టెంపో' అనే మీడియా సంస్థతో కలిసి నిర్వహించిన పరిశోధనాత్మక కథనంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. శ్రీవాస్తవ మాజీ వ్యాపార భాగస్వామి నీల్స్ ట్రూస్ట్ అమెరికా కోర్టులలో దాఖలు చేసిన సివిల్ కేసుల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఆ సమయంలో ఇండోనేషియా రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ప్రస్తుత అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో పాటు, పలువురు ఉన్నతాధికారులతో శ్రీవాస్తవకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఈ నివేదిక పేర్కొంది. తనను తాను "మిస్టర్ జీ" అని ప్రచారం చేసుకునేవాడని, తాను గతంలో బాలి బాంబు దాడుల దర్యాప్తులో కూడా పాల్గొన్నానని శ్రీవాస్తవ చెప్పుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. 2020-2022 మధ్య కాలంలో, రక్షణ రంగంలో ఎటువంటి ముందస్తు అనుభవం లేని శ్రీవాస్తవకు చెందిన కంపెనీలు ఎఫ్-15 ఫైటర్ జెట్లు, బ్లాక్ హాక్ హెలికాప్టర్ల కొనుగోలుకు సంబంధించి ఐదు ప్రాథమిక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అయితే, ఇవేవీ కార్యరూపం దాల్చలేదు. ఈ ఒప్పందాలు కేవలం ప్రాథమిక దశకు మాత్రమే పరిమితమయ్యాయని, వీటికి ఎటువంటి చట్టపరమైన గుర్తింపు లేదని ఇండోనేషియా రక్షణ శాఖ స్పష్టం చేసింది.

## కిసాన్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారం, దాని పోషక విలువలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పదార్థాల వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ రాజ్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు సుకన్య,మొతిరాం,లయ,అంగన్వాడి సూపర్వైజర్ రేవతి, అంగన్వాడీ కార్యకర్త రాజమణి,బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోండి ప్రభుత్వ పథకాలు పొందండి

**పోరు తెలంగాణ పతినిధి రవి దండేపల్లి:** రైతులకు సంబంధించిన వివిధ ప్రభుత్వ సేవలు, పథకాలు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా రైతులకు ఎరువుల బుకింగ్, పంట నమోదు, పంటను ప్రభుత్వానికి విక్రయించడం, ప్రభుత్వ సబ్సిడీలు మరియు ఇతర వ్యవసాయ ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుంది. ఒకే ఫార్మర్ ఐడీ ద్వారా రైతు వివరాలు నమోదు కావడంతో ప్రభుత్వ సేవలు మరింత సులభతరం కానున్నాయి. రైతులు ఆధార్ నంబర్, మొబైల్ నంబర్‌తో OTP ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రైతులకు సాంకేతికంగా సహాయం అందించేందుకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు (AEO), మీ సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు (CSC) అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని అధికారులు కోరారు.

## కిసాన్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారం, దాని పోషక విలువలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పదార్థాల వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ రాజ్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు సుకన్య,మొతిరాం,లయ,అంగన్వాడి సూపర్వైజర్ రేవతి, అంగన్వాడీ కార్యకర్త రాజమణి,బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## రెంజర్ల గ్రామంలో గణేష్ లడ్డు వేలం పాటలో 35,600 లకు కైవసం చేసుకున్న దంపతులు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణపతి లడ్డు వేలం పాట చేపట్టారు. గ్రామానికి చెందిన మేదరి గంగాధర్ దంపతులు రూ. 35,600/- రూపాయలకు దక్కించుకోవడం జరిగిందని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,ఆయా కుల సంఘాల పెద్దలు, ఆకుల రాజారెడ్డి,వడ్ల కిష్టయ్య, భూమారెడ్డి, లింబాద్రి, గుండ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై బిఆర్ఎస్ బియల్ఎ లకు రేగా కాంతారావు సూచనలు



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ- పినపాక నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము) మణుగూరు: సెప్టెంబర్ 22 :** తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,ప్రస్తుతం ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ , ఓటర్ల వివరాల పరిశీలన మరియు వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రతి బిఎల్ఏ తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌పై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు. మన బూత్ పరిధిలోని ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడాలి. ఏవైనా అభ్యంతరాలు, తప్పులు లేదా అర్హత ఉన్న ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోవడం గమనించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ ప్రక్రియను పూర్తి చేయించాలి. ప్రత్యేకంగా నోటీసులు అందిన ఓటర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి, వారికి అవసరమైన సహకారం అందించాలి. ప్రతి బిఎల్ఏ తమ బూత్‌లో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అప్రమత్తంగా పనిచేయాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బూత్ స్థాయిలో నిరంతరం మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, స్థానిక బిఎల్ఏ లను సమన్వయం చేస్తూ, వారిని పర్యవేక్షిస్తూ, ప్రతి అర్హత కలిగిన ఓటు రక్షించబడేలా బాధ్యతగా వ్యవహరించాలని కోరుతున్నాను.

## మురుగు నీటి అడ్డగా చెన్నూరు గురుకుల బాలికల హాస్టల్



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు ::** చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికల హాస్టల్ వెనుక మురుగునీటి నిల్వ లు ఉండటము వల్లా దోమలు, ఈగలతో నింది దుర్గంధము వెదజల్లుతున్నది. దీని వలన విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. మురుగునీటిని తొలగించి బాలికల ఆరోగ్యాన్ని కాపాడాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చెస్తున్నారు.హాస్టల్ వెనుక మురుగునీరు నిలిచిపోవడంతో విద్యార్థులు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు.తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి మురికి నీటిని తొలగించవలసిందిగా కోరుతున్నాం.

# వినాయక నిమజ్జనం వేడుకల్లో ఆరోగ్యమే మహాభాగ్యం

### ప్రజలు, నిర్వాహకులు ప్రత్యేక ఆరోగ్య--భద్రతా జాగ్రత్తలు పాటించాలి

**పోరు తెలంగాణ ప్రతినిధి // మెట్ పల్లి :** అధిక శబ్దంతో ఢజేలు వినియోగించవద్దు -- మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మెట్‌పల్లి: వినాయక నిమజ్జనం సందర్భంగా మెట్‌పల్లి మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో పాటు ఆరోగ్య, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి సూచించారు. నిమజ్జనం కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలుషిత నీరు, ఆహారం, దోమల వ్యాప్తి, అంటువ్యాధులు మరియు నీటిలో ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిమజ్జనం ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ, అధికారులు సూచించిన భద్రతా మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

**అధిక శబ్దంతో ఢజేలు వద్దు**

వినాయక నిమజ్జనం సందర్భంగా అధిక శబ్దంతో ఢజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగించకూడదని డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి సూచించారు. అధిక శబ్దం వల్ల ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్నవారికి అసౌకర్యం కలగడంతో పాటు శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి అనుమతించబడిన శబ్ద పరిమితుల్లోనే సౌండ్ సిస్టమ్స్‌ను వినియోగిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు.




**ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు**

శుభ్రమైన తాగునీటిని మాత్రమే వినియోగించాలి.

అపరిశుభ్రమైన ఆహారం, కలుషిత నీటిని తీసుకోకూడదు.

పిల్లలు, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

చెరువులు, కుంటలు మరియు ఇతర నీటి వనరుల్లోకి ప్రమాదకరంగా దిగకూడదు.

అధికారులు ఏర్పాటు చేసిన సురక్షిత నిమజ్జన ప్రాంతాల్లోనే కార్యక్రమాన్ని నిర్వహించాలి.

నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి వెళ్లడం, ఈత కొట్టడం పూర్తిగా నివారించాలి.

వర్షాకాలం నేపథ్యంలో పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసి దోమల వ్యాప్తిని అరికట్టాలి.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిమజ్జన ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలి.

అధిక శబ్దంతో ఢజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగించకుండా శబ్ద కాలుష్యాన్ని నివారించాలి.

ఎండలో ఎక్కువసేపు ఉండకుండా తగినంత నీరు తాగుతూ అవసరమైనప్పుడు విశ్రాంతి తీసుకోవాలి.

జ్వరం, వాంతులు, విరేచనాలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం వంటి ఆరోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి.

**ఆరోగ్య శాఖ అప్రమత్తం**

వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలకు అవసరమైన ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు మండల వైద్యాధికారి తెలిపారు. "వినాయక నిమజ్జనం ప్రతి ఒక్కరికీ ఆనందకరమైన వేడుకగా ఉండాలి. భక్తితో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత మరియు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, అధిక శబ్దం మరియు ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి. అందరం కలిసి ప్రశాంతమైన, సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వినాయక నిమజ్జనాన్ని నిర్వహించుకుందాం" అని డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి
మండల వైద్యాధికారి, మెట్‌పల్లి

## బన్సీదర్, కౌసల్య భాయ్ లాహోటి గార్ల స్మారకార్థముగా చెన్నూరు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** 40 మంది కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలింపు తేది. 22.09.2026 మంగళవారం నాడు చెన్నూరు లయన్స్ క్లబ్ కరీంనగర్ లోని రేకుర్తి ఉదార నేత్ర వైద్యశాల వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో చెన్నూరు లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించగా 62 బి పి,షుగర్, కంటి పరీక్షల అనంతరం 40 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు రేకుర్తి ప్రతినిధి సమీ మరియు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ ప్రకటించారు.నేడు రేకుర్తి ఆసుపత్రి బస్సు ద్వారా ఉచిత ప్రయాణంతో రేకుర్తి చేరుకుంటారు.రేపు కంటి ఆపరేషన్స్ అవుతాయి.గురువారం నాడు చెన్నూరుకు తిరిగి వస్తారని చెన్నూరు క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ తెలిపారు. చెన్నూరులో జరిగిన ఉచిత కంటి శిభిరం నిర్వహణ అయిన ఖర్చును చెన్నూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ లాల్ లహోటి సోదరుడు డాక్టర్ ఓం లహోటి గార్ల అమ్మ నాన్న కీర్తిశేషులు బాన్సిదర్ లహోటి కౌసల్య బాయిలహోటి లాహోటి గార్ల జ్ఞాపకార్థం సుమారు 15,000 రూపాయలు స్పాన్సర్ చేసినందుకు క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ మరియు జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి ప్రత్యేకంగా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ప్రముఖ వైద్యులు శంకర్ లాల్ లాహోటి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి, 320జి జిల్లా కాబినెట్ సభ్యుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, క్లబ్ కార్యదర్శి లయన్ కప్ప ప్రతాప్ సింగ్, సభ్యులు లయన్ బొల్లంపల్లి నాగరాజా గౌడ్, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ పుప్పిరెడ్డి దీక్షిత్,లయన్ సొడం సంతోష్, లయన్ నిమ్మల విశాల,ఐ క్యాంప్ చైర్పర్సన్ లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబు,ఎ ఎన్ ఎమ్ కె.శ్యామల,ఆశ జే.స్వరూప, ఎ.సరోజ, ఎ.లక్ష్మి, ఎస్.ఉమ, సామాజిక కార్యకర్తలు మంత్రి తిరుపతి, బైరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.







## బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తప్పవు: తుర్రవారిగూడెం సర్పంచ్,ఉప సర్పంచ్



**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ- పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము) :** తుర్రవారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా మరియు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ కుంజ జూన్,ఉప సర్పంచ్ ధారావత్ హర్ష నాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల సంక్షేమం మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యంగా బెల్ట్ షాపుల నిర్వహణకు ఉదయం6:00 గంటల నుండి రాత్రి 9:00గంటల వరకు మాత్రమే సమయాన్ని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. నిర్ణయించిన సమయం దాటిన తర్వాత కూడా ఎవరైనా బెల్ట్ షాపులు నడిపినా,నిబంధనలు అతిక్రమించినా వెంటనే గ్రామ పంచాయతీ పాలకవర్గానికి తెలియజేయాలని గ్రామస్తులను కోరారు.అదేవిధంగా గ్రామంలోకి తెలియని వ్యక్తులు లేదా కొత్తవారు ఎవరైనా వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే గ్రామ పంచాయతీకి లేదా స్థానిక అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గుప్తంగా ఉంచుతామని, నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ భద్రత మరియు శాంతియుత వాతావరణం కోసం ప్రజలు,వ్యాపారులు ఈ నిర్ణయానికి కట్టుబడి పంచాయతీకి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యే పాయం చొరవతోలిరైతుల చిరకాల స్వప్నం సాకారం మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవం..!

### ఎన్నో ఏళ్లుగా రైతుల ఎదురుచూపులకు తెర.. సాగునీటి కల సాకారం

### సీతారామ ప్రాజెక్ట్‌తో పినపాక రైతాంగానికి సాగునీటి భరోసా..



**కొత్తగూడెం సెప్టెంబరు 22 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలో ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయిన సందర్భంగా 23-09-2026న ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి . మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి . నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ూ పౌర సంబంధాల శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి . తుమ్మల నాగేశ్వరరావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖల మంత్రి . . వాకిటి శ్రీహరి , మహబూబాబాద్ ఎంపీ శ్రీ. పోరిక బలరాం నాయక్ పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేసి మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభించనున్నారు. సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తవడంతో అశ్వాపురం మండలంతో పాటు పినపాక నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి భరోసా మరింత బలోపేతం కానుందని, ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న సాగునీటి కల సాకారమవుతున్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో సకాలంలో హాజరై మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు

## డెంగ్యూ-మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ రహేలా తన్వీర్



**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 21 :** ఈరోజు నెక్కొండ మండలంలోని కస్నా తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగలి తండాలో వైద్య శిబిరం నిర్వహించబడినది, ఈ కార్యక్రమంలో మంగలి తండా, గాజ్య తండ మరియు సూరిపల్లి పరిసర ప్రాంత తండావాసులు కూడా పాల్గొని చికిత్సలు పొందినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రహేల తన్వీర్ మాట్లాడుతూ ఈ యొక్క వాతావరణ పరిస్థితులలో మురుగునీటి కాలువలు, పాత కొబ్బరి బోండాలు, పాత టైర్లు, పాత కూలర్లలో నీటి నిలువలు ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండడంవల్ల డెంగ్యూ మలేరియా ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 93 మంది ప్రజలు చికిత్సలు పొందినారు. మరియు రక్తపూత నమూనా పరీక్షలు చేయడం జరిగింది. మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రహేల తన్వీర్, పిహెచ్ఎన్ అన్నమేరి ఏఎన్ఎం సరోజ మరియు ఆశలు లక్ష్మి, సునీత, ప్రేమలత, కవిత, స్రవంతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెంగల్ ప్రభుత్వ పాఠశాలలో 200 మొక్కలు నాటిన పాలక వర్గం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** భీంగల్ మండలంలోని చెంగల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఆధ్వర్యంలో 2 వందల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత,రాజు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడడం కోసం, వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం, ఈ చెట్లు దోహదం చేస్తాయని తెలిపారు. మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రభుత్వం మొక్కల పెంపకం విధానాల పట్ల అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ గౌడ్, కార్యదర్శి వినయ్, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో ఎమ్మెల్యే

### ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి..

### మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..



**మహేశ్వరం, సెప్టెంబర్ 22, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** జిల్లెలగూడలో నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు పోరెడ్డి వంశీదర్ రెడ్డి, సిద్దాల శ్రీధర్ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె వేడుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి హరిత తెలంగాణగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు దీప్ లాల్ చౌహాన్, జంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సిద్ధాల భరత్, బీరప్ప, లావణ్య, భూపేష్, అవినాష్, లత, బాలరాజ్, శీను నాయక్ పాల్గొన్నారు.

# మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం: ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి)అశ్వాపురం సెప్టెంబర్ 22:-** మండలం పరిధిలో బిజీ కొత్తురు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పినపాక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) పాయం వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి, జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఇరిగేషన్ మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన సభాస్థలి,డెలివరీ పాయింట్, హెలిప్యాడ్ ప్రాంతాలను తనిఖీ చేశారు.

**ప్రధాన పరిశీలనాంశాలు:**

సభాస్థలి పరిశీలన: గొందిగూడెంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభా ప్రాంగణాన్ని పరిశీలించి, హాజరయ్యే ప్రజలు, నాయకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు పకడ్బందీగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. డెలివరీ పాయింట్ తనిఖీ: మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం డెలివరీ పాయింట్ వద్ద జరుగుతున్న పనుల పురోగతిని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకుని, ప్రారంభోత్సవానికి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు: మంత్రుల రాక కోసం మారెళ్లపాడులో సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్ మ్యాప్ సమీక్ష: మంత్రుల పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను పరిశీలించి, మార్గమధ్యంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు మరియు అధికారులను కోరారు. మంత్రుల పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లోనే పదే పదే రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి

## 64 ఏళ్ల వ్యక్తిలో అనీమియా, ప్లేట్‌లెట్ల తగ్గుదలతో బైసైటోపీనియా

బోన్‌మారో పరీక్షల్లో ప్రైమరీ మైలోఫైబ్రోసిస్ అనుమానం

**పోరు తెలంగాణ,ఖమ్మం, సెప్టెంబర్ 22:** తరచూ జ్వరం, తీవ్రమైన నీరసం, పదేపదే రక్తం ఎక్కించాల్సిన పరిస్థితిని నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. ఇలాంటి లక్షణాలతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన 64 ఏళ్ల వ్యక్తికి మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన పరీక్షల్లో అనీమియా, థ్రాంబోసైటోపీనియాతో కూడిన బైసైటోపీనియా ఉన్నట్లు గుర్తించారు. పెరిఫెరల్ బ్లడ్ స్మీయర్ లో ల్యూకో ఎరిత్రో బ్లాటిక్ బ్లడ్ పిక్చర్ కనిపించింది. నెల రోజులుగా జ్వరం, ఒళ్లు నొప్పులు, నీరసం తదితర సమస్యలతో బాధపడుతున్న ఆయనకు ఆసుపత్రికి రాక ముందే ఒక్క నెలలో ఏడు యూనిట్ల ా=దీజ ఎక్కించాల్సి వచ్చింది. కారణాన్ని తెలుసుకునేందుకు బోన్ మారో ఆస్పిరేషన్, బోన్ మారో బయాప్సీ నిర్వహించగా ప్రైమరీ మ్యాలోఫిబ్రోసిస్




(గ్రేడ్ ఖీ) ఉండవచ్చనే సూచనలు కనిపించాయి. ాచీస ప్యానెల్ నెగిటివ్ గా వచ్చింది. ఆసుపత్రిలో మరో మూడు యూనిట్ల ల్యూకోడెప్లేటెడ్ ా=దీజ అందించారు. చికిత్స మధ్యలో ఆయాసం, జ్వరం, ాజూూ2 తగ్గడంతో ఐసీయూకు తరలించి బ్రాడ్ స్పెక్ట్రమ్ యాంటీ బయోటిక్స్ తో పాటు సపోర్ట్ కేర్ అందించారు. స్టెరాయిడ్స్, ×వీఱఱం, ఇంజెక్టబుల్ జూూతో చికిత్స ప్రారంభించడంతో పరిస్థితి క్రమంగా మెరుగుపడి హీమోడైనమికల్‌గా స్థిరపడింది. డా. ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, అనీమియా, ప్లేట్‌లెట్లు తగ్గిపోవడంతో పాటు పదేపదే రక్తం అవసరమయ్యే రోగుల్లో కారణాన్ని తెలుసుకునేందుకు సమగ్ర హీమటాలజీ, బోన్‌మారో పరీక్షలు కీలకమన్నారు. ఈ రోగి బోన్‌మారో పరీక్షల్లో ావీఖీ ఉండవచ్చనే సూచనలు కనిపించాయని, తదుపరి మూల్యాంకనం, నిరంతర ఫాలోఅప్ అవసరమని తెలిపారు. క్లిష్టమైన రక్త, బోన్‌మారో సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు హీమటాలజీ, హీమటో-ఆంకాలజీ, క్రిటికల్ కేర్ సహా బహుళ విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులు విరామం లేని ఉద్యమం నిర్వహించారు

## గోపగాని శంకరరావు.

**బూర్గంపాడు సెప్టెంబర్ 22 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : ాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, లక్ష్మీపురం లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నల్లమోతు సురేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా గోపగాని శంకరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీగా నష్ట పోయినదని అన్నారు. రెండు మండలాలు ములుగు జిల్లాలో కలిపి, ఐదు మండలాలు ఆంధ్రాలో కలిపి ఈ జిల్లాను కోలుకోకుండా నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కడు నిర్భయతో వ్యవహరించారన్నారు. అంతే కాకుండ పోలవరం రివర్స్ వాటర్ తో చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం, అశ్వాపురం, బూర్గంపహాడ్, భద్రాచలం తదితర మండలాల ప్రజానీకం ముంపు బారిన పడి జన జీవనం స్తంబించటంతో వ్యవసాయ పంటలు పూర్తిగా చేతికందక ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ముంపు బారిన పడ్డ గ్రామాల ప్రజలు గత ప్రభుత్వంలో పలుమార్లు పాలకులకు విన్నవించుకోగా మెరక ప్రాంతంలో ఇండ్లు నిర్మించి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ అవి నీటి మూటలుగా మిగిలిపోయాయి. రాష్ట్రంలో అధికారం మారి చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ



ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించడంలో విఫలమైనదని అన్నారు. సత్వరం ఆంధ్రా ముఖ్యమంత్రి తో మాట్లాడి పోలవరం ఎత్తును తగ్గించాలని, ఈ ప్రాంతంలో ఇంకా ఆర్ ఆఆర్ ప్యాకేజీ అందరికి అందే విధంగా ముంపు ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చర్చించుకొని పక్కా ఇండ్లు నిర్మించాలని, 2014 జూన్ 2 వరకు ఈ ప్రాంతంలో వుండి పాలకుల చీకటి ఒప్పందాలకు బలై ఆంధ్రా ప్రాంతంలో కలపబడిన ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చే అన్ని సౌకర్యాలు కల్పించి వారిని ఆదుకోవాలని తెలంగాణ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకాలంలో అనేక కేసులను ఎదుర్కొని తమ విలువైన కాలాన్ని కోల్పోయిన తెలంగాణ యువతరానికి ఉద్యోగకల్పనలో వయసును సడలించాలని, ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యమకారుల గుర్తింపు కమిటి సభ్యులు ప్రొఫెసర్ ప్రకోదండరాం ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన వినతి పత్రంలో వివరించటం జరిగినదని అన్నారు. కే కే కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు, విద్యావేత్త మహమ్మద్ నహీం సాబ్ అకాల మరణం పొందటం ఉద్యమకారులకు తీరని నష్టం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సమావేశంలో నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1.8శాతం ఓట్లతో అధికారం చేపట్టిందనే విషయం మర్చిపోకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బట్టు రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పోడియం నరేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ మూల నాగిరెడ్డి,పినపాక నియోజకవర్గ కన్వీనర్ కొక్కొండ ప్రసాద్, నాయకులు తోడేటి సత్యనారాయణ, బాగి వెంకటరావు, రవి కుమార్, దామోదర్ రెడ్డి, ఉద్యమకారులు దాసరి సాంబయ్య, కరీం, ఆలీ, హుస్సేన్, అనిల్, పుల్లయ్య, రామాంజరెడ్డి, నర్సింహారావు, రఘు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండ
# 90 మందికి 91 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## మహిళల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం . ఎమ్మెల్యే మాధవరెడ్డి.

**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 22** : నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ, చెన్నారావుపేట మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండలానికి 56 చెక్కులు, నెక్కొండ మండలానికి 34 చెక్కులు కలిపి మొత్తం 90 మంది లబ్ధిదారులకు సుమారు రూ.91 లక్షలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ... తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వివాహం చేసుకున్న మహిళలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఒక్కొక్కరికి లక్ష వేయి రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని, తెలంగాణలోని కాంగ్రెస్



ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఎప్పుడు పేదల పక్షపాతిగా ఉంటుందని, రాష్ట్రంలోఅన్ని వర్గాల ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు పోతున్నదని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా తోడ్పాటు అందిస్తుందని, అందుకే వారి పేరుపై ఉచిత విద్యుత్తు, సబ్సిడీకి గ్యాస్, వడ్డీ లేని రుణాలను మహిళలకు అందిస్తూ వారు అభివృద్ధిని సాధించే విధంగా కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు చల్లా శ్రీపాల్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, భూక్యా గోపాల్ నాయక్ , మొగిలి వెంకట్ రెడ్డి, నెక్కొండ తహసిల్దార్ రాజకుమార్ ఎంపీడీవో యాసశీ లావణ్య, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , పెండెం రామానంద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, నెక్కొండ ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు, లబ్ధిదారులు , కాంగ్రెస్ ముఖ్య నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామంలో వీబీజీ రాంజీ ట్రెంచ్ వర్క్ ప్రారంభం

## ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 22 :** భీమారం మండలం ధర్మారం గ్రామ పంచాయితీ పరిధిలో వీబీజీ రాంజీ కార్యక్రమంలో భాగంగా ట్రెంచ్ వర్క్ పనులను ఎంపీడీవో వీణ సర్పంచ్ దాసరి మణిదీపక్ ప్రారంభించారు. అనంతరం ధర్మారం గ్రామ పంచాయితీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అధికారులు, గ్రామ పంచాయితీ సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల ఎంపీడీఓ వీణ, ఎంపీవో సతీష్ రెడ్డి, ఏపీఓ జీనత్, సర్పంచ్ దాసరి మనిదీపక్, పంచాయితీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతిని దర్శించుకున్న గంట రాములు యాదవ్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రం ఆర్టిజన్ కాలనీలోని నిర్మాణంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం ఓదెలమాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ గణపతినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయానికి 35 వేల విలువగల గ్రిల్స్ గంట రాముల యాదవ్ వితరణగా అందజేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు వారిని దేవాలయానికి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు వీరి వెంట గోపరపల్లి సర్పంచ్ మద్దేన వేణి రవి యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో "ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమం ఏర్పాటు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : జక్రాన్పల్లి మండలంలోని సికింద్రాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఏక్ పేడ్ మాకే నామ్"కార్యక్రమం నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, ప్రకృతి పట్ల విద్యార్థుల్లో బాధ్యతను పెంచడమే ఈ ప్రభుత్వ ఉద్దేశమని సర్పంచ్ అరుణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వరూప, కార్యదర్శి రాజేశ్వర్, పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజీఎం దగ్గర మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం (ప్రతినిధి) మణుగూరు సెప్టెంబర్ 22:-** తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..వరంగల్ ఎంజీఎం దగ్గర మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను ఈ రాష్ట్ర లో శాంతిభద్రతలు లేవు.పోలీసులే రౌడీయిజం చేస్తున్నారు,రోగులను పరామర్శించి,ఆసుపత్రి దుస్థితి పరిశీలించడం నేరమా...!!? వినయ్ భాస్కర్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గం. దాడి చేసిన పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాను పాలన చేతగాని దద్దమ్మలు, ప్రశ్నిస్తున్న ప్రతిపక్షం మీద దాడులు చేయిస్తున్నారు.అనగ తొక్కాలని చుస్తే అంతకు రెట్టింపు ఉత్సాహంతో ముందుకు పోతాం.రాష్ట్రంలో జరుగుతున్న దాడులు,మా నాయకుల మీద అక్రమ కేసులు ఈ ప్రభుత్వం పతనానికి నాంది.ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది.ప్రజలు ప్రశ్నించుకుండా డైవర్షన్ కోసం ప్రతిపక్షాన్నిఅణగదొక్కుతున్నారు.రేవంత్ రెడ్డి నీ ప్రభుత్వం పని అయిపోయింది.రోజులు లెక్కపెట్టుకో.. మీకు రోషం ఉంటె ఆరోగ్యారంటీలు అమలు చెయ్యి .వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే, నువ్వు నీ కాంగ్రెస్ నేతలు, నీకు చెంచాగిరి చేస్తున్న పోలీసులు ఇంతకు పదిరెట్లు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అనీ ఈ ప్రభుత్వన్ని హెచ్చరించారు.

# కె.పి.హెచ్.బి 'శ్రీ వైష్ణవి హోమ్స్'లో ఘనంగా గణేష్ నిమజ్జనం, అన్నదాన కార్యక్రమం

## కె.పి.హెచ్.బి:





కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ (KPHB) పరిధిలోని 'శ్రీ వైష్ణవి హోమ్స్' అపార్ట్‌మెంట్‌లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఐదు రోజుల పాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అపార్ట్‌మెంట్ వాసులు, సెప్టెంబర్ 19వ తేదీన నిమజ్జనం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి ముందు మహా గణపతికి వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, మహా మంగళ హారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో అపార్ట్‌మెంట్ వాసులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం డప్పు చప్పుళ్ళు, భజనల నడుమ శోభాయాత్రగా వెళ్లి గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. అందరి సహకారంతో ఈ వేడుకలను విజయవంతంగా పూర్తి చేసినట్లు అపార్ట్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి హోమ్స్ అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, యువకులు మరియు చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డెంగ్యూ-మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మండల వైద్యాధికారి డాక్టర్ రహేలా తన్వీర్



**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 22 :** ఈరోజు నెక్కొండ మండలంలోని కస్నా తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగలి తండాలో వైద్య శిబిరం నిర్వహించబడినది, ఈ కార్యక్రమంలో మంగలి తండా, గాజ్యు తండ మరియు సూరిపల్లి పరిసర ప్రాంత తండావాసులు కూడా పాల్గొని చికిత్సలు పొందినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రహేల తన్వీర్ మాట్లాడుతూ ఈ యొక్క వాతావరణ పరిస్థితులలో మురుగునీటి కాలువలు, పాత కొబ్బరి బోండాలు, పాత టైర్లు, పాత కూలర్లలో నీటి నిలువలు ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండడంవల్ల డెంగ్యూ మలేరియా ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 93 మంది ప్రజలు చికిత్సలు పొందినారు. మరియు రక్తపూత నమూనా పరీక్షలు చేయడం జరిగింది. మందులు పంపిణీ చేయడం జరిగినది. వీఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రహేల తన్వీర్, పిహెచ్ఎన్ అన్నమేరి ఏఎన్ఎం సరోజ మరియు ఆశలు లక్ష్మి, సునీత, ప్రేమలత, కవిత, స్రవంతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమం



**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 22 :** భీమారం మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని సర్పంచ్ దుర్గం తిరుపతి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గం జనార్దన్, పంచాయతీ కార్యదర్శి వసుంధర, ప్రధానోపాధ్యా యుడు ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కె ఎల్ ఆర్ ను కలిసిన

## డిసిసి అధ్యక్షురాలు పారిజాత



**మహేశ్వరం, సెప్టెంబర్ 22, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా ఇటీవల నియమితులైన బడంగ్ పేట్ మాజీ మేయర్, పిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మంగళవారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## హెచ్ఐవి నివారణకు అవగాహనే ప్రధానం



**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:సెప్టెంబర్ 22.(పోరు తెలంగాణ న్యూస్:) :** హెచ్ఐవి నివారణకు అవగాహనే ముఖ్యమని దోమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం దోమకొండలోని బాలికల, బాలుర, పలుగడ్డ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్యశాఖ, వై ఆర్ జీ కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు మాట్లాడుతూ... హెచ్ఐవి వ్యాపించే మార్గాలు, లక్షణాల గురించి వివరించారు. హెచ్ఐవి బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను తెలిపారు. హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షత చూపరాదని పేర్కొన్నారు. హెచ్ఐవి, ఎస్టిఐ వ్యాధుల రిస్క్ అసెస్మెంట్కు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీజీ హెచ్ఎంలు శరత్ కుమార్, రాధా లక్ష్మి, జశ్వంత్ రావు, ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ బాలకిషన్, ఎస్ ఎస్ కె అవుట్ రిచ్ వర్కర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## మద్దికల్ గ్రామపంచాయతీలో అల్పాహార కార్యక్రమం

### ప్రారంభించిన సర్పంచ్ పోతేం సమ్మయ్య.





**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 22 :** భీమారం మండలం,మద్దికల్ గ్రామపంచాయతీలో ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సర్పంచ్ పోతెం సమ్మయ్య ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంతో పిల్లల హాజరు పెరుగుతుందని పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాడి జనార్ధన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ యూత్ నవీన్, కారోబార్ చందు పాల్గొన్నారు

## గణపతిని దర్శించుకున్న గంట రాములు యాదవ్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రం ఆర్టిజన్ కాలనీలోని నిర్మాణంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం ఓదెలమాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ గణపతినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయానికి 35 వేల విలువగల గ్రిల్స్ గంట రాముల యాదవ్ వితరణగా అందజేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు వారిని దేవాలయానికి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు వీరి వెంట గోపరపల్లి సర్పంచ్ మద్దేన వేణి రవి యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదిదేవుడు విఘ్నేశ్వరుడికి

## పూజలు ఎంతో పవిత్రమైనవి

### డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 22(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** ఆదిదేవుడు విఘ్నేశ్వరుడికి నిర్వహించే పూజలు ఎంతో పవిత్రమైనవని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం కేశవాపురం గ్రామంలో కె.పి. హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాన్ని కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి శుభకార్యక్రమాన్ని ప్రారంభించినా తొలుత విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, గంధం రామయ్య, అజ్మీరా రమేష్, గంధం నరసింహారావు, గంధం సతీష్, గంధం వెంగళరావు, ఎస్కే షఫీ, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల 'కల'కు సహకారం...!



### ఇక తుమ్మలచెరువుకు గోదావరి జలాలు...!!

### తుమ్మలచెరువును 'తుమ్మలసాగర్'గా తీర్చిదిద్దాలి...

### మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము)అశ్వాపురం: సెప్టెంబర్ 22:-** మండలం పరిధిలో ఎన్నో ఏళ్లుగా తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు ఎదురుచూస్తున్న గోదావరి జలాల కల సాకారం అవుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి అన్నారు.తుమ్మలచెరువుకు గోదావరి జలాలు అందడంతో పాటు భవిష్యత్లో దీనిని 'తుమ్మలసాగర్'గా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఉమ్మడి పంచాయతీ సర్పంచ్గా ఆ తరువాత ఎంపీపీగా ఉన్నప్పటి నుంచే తుమ్మలచెరువుకు గోదావరి జలాలు తీసుకురావాలన్న లక్ష్యంతో కృషి చేశానని తెలిపారు.సర్పంచ్ గా ఎంపీపీగా ఉన్న సమయంలో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అనంతరం అప్పటి సీఎం కేసీఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. ఆ ప్రయత్నాలు సీతారామ ప్రాజెక్టు, మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పనతో ఆనాటి పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు మారేళ్ళపాడుకు శంకుస్థాపన చేయడం పనులు చెక చెక జరిగిపోవడం ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మారడం దారితీశాయని పేర్కొన్నారు. "ప్రభుత్వాలు మారవచ్చు.. నాయకులు మారవచ్చు.. కానీ రైతుల నీటి అవసరం మాత్రం మారలేదు. మళ్లీ ఆగిన ప్రాజెక్టు పనులు ముందుకు సాగడంతో తుమ్మలచెరువుకు గోదావరి జలాలు చేరడం నా చిరకాల స్వప్నం సాకారమైన క్షణం" అని మల్లారెడ్డి భావోద్వేగంతో అన్నారు. గోదావరి జలాలతో రైతుల పొలాలు పచ్చగా మారి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. తుమ్మలచెరువు కట్టను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్లు, పర్యాటక సౌకర్యాలు ఏర్పాటు చేసి 'తుమ్మలసాగర్'గా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి కోరారు.

## క్రీడలతోనే సమగ్ర వ్యక్తిత్వ వికాసం

### యువత క్రీడలు, సాంస్కృతిక రంగాల వైపు దృష్టి సారించాలి

### గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలి

### స్థానిక ప్రతిభకు జాతీయ స్థాయి వేదిక కల్పిస్తున్న ఎస్జీఏ ఫౌండేషన్

### క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు







**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 22(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలతో కూడిన సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. యువత చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (ఎస్ జి ఏ ఫౌండేషన్) ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్స్--2026 ముగింపు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడా మైదానంలో గెలుపు ఎంత ముఖ్యమో, ఓటమి నుంచి నేర్చుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ పట్టుదలతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, సమయపాలన, ఐక్యత, పోరాటపటిమ, సహనాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

స్థానిక ప్రతిభకు జాతీయ స్థాయి వేదిక

పాల్వంచ--కొత్తగూడెం ప్రాంతంలో జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా స్థానిక క్రీడాకారులకు జాతీయ స్థాయి క్రీడాకారులతో పోటీపడే అవకాశం, విలువైన అనుభవం, ప్రతిభను చాటుకునే వేదిక లభిస్తుందని అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని కూనంనేని సాంబశివరావు తెలిపారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడా మైదానాలు, మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**యువత వ్యసనాలకు దూరంగా.. క్రీడల వైపు**

ప్రస్తుతం యువతను ఆకర్షిస్తున్న చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు క్రీడలు అత్యంత ప్రభావవంతమైన మార్గమని ఎమ్మెల్యే అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాలు కలిసి యువతను క్రీడల వైపు మళ్లించాల్సిన బాధ్యత ఉందన్నారు. మైదానాల్లో పరుగులు తీసే యువతే ఆరోగ్యకరమైన సమాజానికి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. ఎస్జీఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించి స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, నాయకులు డి. సుధాకర్, శనగారపు శ్రీనివాసరావు, వైఎస్. గిరి, ఆవుల సతీష్, కాకటి రవీందర్, భూతం కిరణ్, ఉపేందర్రెడ్డి, ఆదినారాయణ, రామారావు, సంజీవరావు, అల్లి వెంకటేశ్వర్లు తదితరులతో పాటు ఫౌండేషన్ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## స్మగ్లర్ల గుప్పిట్లో అటవీ-శాఖ.?

### కంచే చేను మేస్తుంటే కాపాడే నాథుడెవరు?

### రెవెన్యూను మించిపోయిన ఫారెస్ట్ అధికారుల అవినీతి దందా.!





**పోరు తెలంగాణ సత్తుపల్లి (ప్రతినిధి):** పర్యావరణాన్ని, అటవీ సంపదను కంటికి రెప్పలా కాపాడాల్సిన అటవీశాఖ... ఇప్పుడు అవినీతికి కేరాఫ్ అడ్రస్గా మారింది. అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే వారి ముందు సాగిలపడుతుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వేలాది హెక్టార్ల అటవీ సంపద కళ్లెదుటే మాయమవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అవినీతిలో ఎప్పుడూ ముందుండే రెవెన్యూ డిపార్ట్మెంట్ను సైతం ఇప్పుడు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మించిపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**"టన్నుకు ఎంత..?" – ఇదీ శాఖలో కొత్త ట్రెండ్!**

అటవీశాఖలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులంతా ఒకే తాటిపై నడుస్తూ అక్రమాలకు వత్తాసు పలుకుతున్నారు. బీట్ ఆఫీసర్ మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ "టన్నుకు ఎంత?" అన్న లెక్కలతో మామూళ్ల మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డిపార్ట్మెంట్కు ఎక్కడ చెడ్డపేరు వస్తుందోనని అక్రమాలను కప్పిపుచ్చుకోవడంలో అధికారులు చూపిస్తున్న 'ఐకమత్యం'.. అడవిని కాపాడటంలో ఏమాత్రం కనిపించడం లేదన్నది సుస్పష్టం.

**స్మగ్లర్లతో దోస్తీ... వన్యప్రాణుల ప్రాణాలకు బలి!**

అడవిలో మూగజీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. వన్యప్రాణులను యథేచ్ఛగా వేటాడి, వాటి మాంసాన్ని బహిరంగంగా అమ్ముకుంటున్నా కనీసం పట్టించుకునే పాపాన పోవడం లేదు. విలువైన అటవీ సంపదను, కలపను పగటిపూటే ఇటుక బట్టీలకు తరలిస్తున్నా... ఎవరి అండతో ఈ దందా సాగుతుందో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. స్మగ్లర్లతో అధికారులు అంటకాగుతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**అరకొర ఫైన్లు... అక్రమాలకు లైన్లు**

అంతా కళ్లెదుటే జరుగుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? స్మగ్లర్లతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుని, పైకి మాత్రం వ్యవహారం చెడిపోకుండా 'అరకొర ఫైన్లు' వేసి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులపై చర్యలు తీసుకునే వారే లేకపోవడం గమనార్హం. అటవీ సంపద కళ్లెదుటే ఆవిరైపోతుంటే చూస్తూ ఊరుకోవడం అంటే, మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకోవడమే. వ్యవస్థలో వేళ్లూనుకున్న ఈ అవినీతి క్యాన్సర్పై ప్రభుత్వం తక్షణమే ఉక్కుపాదం మోపాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే... భవిష్యత్తు తరాలకు అడవులు కేవలం కాగితాల మీద, కథల్లో మాత్రమే మిగిలిపోవడం ఖాయం!

## భూ సర్వేకు శ్రీకారం పినపాక పట్టీనగర్లో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేస్ట్ పరిశీలన

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 22 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూముల హద్దులు, విస్తీర్ణం, హక్కులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా నమోదు చేసేందుకు చేపట్టిన భూ సర్వే ప్రక్రియ బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ గ్రామానికి వచ్చి భూ సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో చేపట్టిన సర్వే పనులను పరిశీలిస్తూ, భూముల హద్దులు, విస్తీర్ణం, సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేశారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి భూ వివరాలను స్పష్టంగా నమోదు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

**ప్రజలకు ఉపయోగపడేలా భూ సర్వే**

భూముల వివరాలు పక్కాగా నమోదు కావడం ద్వారా భవిష్యత్లో హద్దులు, విస్తీర్ణం తదితర అంశాలకు సంబంధించిన వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. సర్వే ప్రక్రియలో గ్రామస్తులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ ప్రక్రియలో పినపాక పట్టీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పద్మ, ఉపసర్పంచ్ వెంకటరమణ ఎమ్మార్వో ప్రసాద్ ఆర్ఐ వెంకటేశ్వర్లు జిపిఓ శ్రీనివాస్ పాల్గొని అధికారులతో కలిసి సర్వే పనులను పరిశీలించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహకారం అందిస్తూ, అధికారులు--ప్రజల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా భూములకు సంబంధించిన వివరాలు స్పష్టంగా ఉండటం ఎంతో ముఖ్యమని, సర్వే ద్వారా గ్రామ ప్రజలకు భవిష్యత్లో ప్రయోజనం చేకూరుతుందని సర్పంచ్ బానోత్ పద్మ పేర్కొన్నారు. అధికారులు చేపడుతున్న సర్వే ప్రక్రియకు గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.

**అధికారుల పర్యవేక్షణలో పకడ్బందీగా ప్రక్రియ**

సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేస్ట్ క్షేత్రస్థాయిలో సర్వే పనులను పరిశీలించడంతో గ్రామస్తుల్లో నమ్మకం పెరిగింది. భూముల వివరాలను సమగ్రంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్లో భూ సంబంధిత సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బానోత్ రాజేష్ తో పాటు పలువురు గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మాత శిశు మరణాల నివారణకు చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ కె.హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కె.హరిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి గత సంవత్సరం జరిగిన 5 మాత మరణాలపై సమీక్ష నిర్వహించారు. వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మాత మరణాలు జరిగిన కుటుంబ సభ్యుల సమక్షంలో మరణాలకు గల కారణాలపై వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో మాత శిశు మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. గర్భిణులకు ప్రతినెల వైద్య పరీక్షలు, స్కానింగ్ చేయించాలని, పోషకాహారం అందించాలని, రక్తహీనతతో బాధపడే వారిని గుర్తించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. సుఖ ప్రసవం జరిగేలా ఏర్పాట్లు చేసి, హై రిస్క్ గర్భిణులను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని, వైద్యుల సూచనలను ప్రతి గర్భిణీ పాటించేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రసవం తర్వాత బాలింతలు పాటించవలసిన అంశాలపై కూడా అవగాహన కల్పించి మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## జైపూర్ లో అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎంపీడీవో



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థులకు అల్పాహార పథకాన్ని తేదీ:-22.09.2026 జైపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాల , ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు , తహసిల్దార్ వనజ రెడ్డి , ఎస్సై భూమేష్, ప్రిన్సిపల్ డి రాజ్యలక్ష్మి,జైపూర్ గ్రామ సర్పంచి కూన భాస్కర్ , ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయులు, నాయకులు సిహెచ్ విశ్వంభర రెడ్డి, సంపత్ రెడ్డి , మంతెన లక్ష్మణ్ అంబాల సంపత్ పంచాయతీ స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో జిల్లాస్థాయి కేబీ రీడతాన్ పఠన పోటీలు

విజేతలకు కలెక్టర్ బహుమతులు.....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాస్థాయి కేబీ రీడతాన్ పఠన పోటీలు నిర్వహించారు. 45 స్కూల్ కాంప్లెక్స్‌లలో విజేతలుగా నిలిచిన ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. విద్యార్థుల్లో పఠనాసక్తి, భాషా నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హరిత హాజరయ్యారు. చిన్న వయస్సు నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, వ్యక్తీకరణ సామర్థ్యాలు పెరుగుతాయని, పఠనాన్ని దైనందిన జీవితంలో భాగం చేయాలని సూచించారు. రాష్ట్రంలో మరే జిల్లాలో లేని విధంగా గత నాలుగేళ్లుగా




ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధన కోసం జిల్లా విద్యాశాఖ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అభినందించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. దహెగాం మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి 5వ తరగతి విద్యార్థి తుమ్మిడి వశిష్ట ప్రథమ స్థానం సాధించగా, రెబ్బెన మండలం గొల్లగూడ పాఠశాల విద్యార్థిని యు. ఐశ్వర్య ద్వితీయ, దహెగాం మండలం చిన్నరాస్పల్లి పాఠశాల నుంచి 5వ తరగతి విద్యార్థిని రౌతు సాన్వి తృతీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు కలెక్టర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి, పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందిస్తూ చదవడం అలవాటుగా చేసుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.

# నర్సన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు, అకాడమిక్ అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 9వ, 10వ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి విద్యాబోధన, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యత, యూనిఫాంలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. అనంతరం పాఠశాలలోని వంటశాల, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో అదనంగా 2 మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పారిశుద్ధ్య సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఎంఈఓ ఎల్లయ్య, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెప్సీబా రాణి, తహశీల్దార్ హిమబిందు, ఏపీఓ అన్నపూర్ణ, సర్పంచ్ రవి, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**కొత్తగూడెం సెప్టెంబర్ 22 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రకటన ద్వారా తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా సుమారు 1,000 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. నిమజ్జన శోభాయాత్రలు జరిగే ప్రధాన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలు, రద్దీ ప్రాంతాలు, సున్నితమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భద్రాచలం నిమజ్జనం ఘాట్ వద్ద పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఘాట్ పరిసరాల్లో పోలీస్ సిబ్బందిని అధిక సంఖ్యలో మోహరించి, రద్దీ నియంత్రణ, వాహనాల రాకపోకలు, పార్కింగ్, శోభాయాత్రల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.




నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపు, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. శోభాయాత్రల్లో డీజేలు, అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టమ్స్, టపాసులకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని, నిమజ్జన సమయంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రమాదకరమైన నీటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీస్, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు గణేష్ మండపాల నిర్వాహకులు, శోభాయాత్ర నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# దశల వారీగా సమస్యల పరిష్కారానికి కృషి

మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి సుభాషిణి..

**మహేశ్వరం, సెప్టెంబర్ 22, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** గ్రామాలలో సర్పంచులు లేవనెత్తిన సమస్యలను దశల వారీగా పరిష్కరించడం జరుగుతుందని మహేశ్వరం మండల ప్రత్యేక అధికారి సుభాషిణి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా ఎంపీడీవో శారదమ్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రధానంగా తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,విద్యుత్, సిసి రోడ్లు, పారిశుద్ధ్యం గ్రామాలలో మద్యం విక్రయాలు గంజాయి పై చర్చించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆమె సూచించారు. వైద్యం పారిశుధ్యం ఐసిడిఎస్ రోడ్లు, అక్రమ మట్టి దందాపై సర్పంచులు అధికారుల దృష్టికి తేవడం జరిగిందని తెలిపారు. సమీక్ష సమావేశంలో ప్రస్తావించిన అంశాలను పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, సహకార




బ్యాంక్ చైర్మన్ మంచెపాండు యాదవ్, ఆర్ ఐ రాజిరెడ్డి వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు





**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 22, 2026 :** జిల్లాలో చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ లో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటి వరకు జరిగిన పురోగతిని సమీక్షించి, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందించిన ఓటర్లకు హియరింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో సంబంధిత ఓటర్ల క్లెయిమ్స్, అభ్యంతరాలు త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో గణపతి నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన డీఐజీ, ఎస్పీ



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని గణపతి నిమజ్జన ప్రదేశాన్ని కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా, జిల్లా ఎస్పీ నితికా పంత్ పరిశీలించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను వీరు పరిశీలించారు. నిమజ్జన రూట్ మ్యాప్స్, నిమజ్జన పాయింట్లు, ఆయా ప్రాంతాల నుంచి తరలించే వినాయక విగ్రహాల సంఖ్య వంటి వివరాలను పోలీస్ అధికారులు, సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, క్రేన్లు, అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలని, వాహనాల రాకపోకలను సమర్థవంతంగా నియంత్రిస్తూ భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయంతో పనిచేయాలని, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా సూచించారు.

# కోటపల్లిలోని ఉషోదయ స్కూల్లో Ek Ped Maa Ke Naam కార్యక్రమంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం







**పోరు తెలంగాణ న్యూస్// చెన్నూరు// కోటపల్లి :** Ek Ped Maa Ke Naam కార్యక్రమంలో కోటపల్లి లోని ఉషోదయ స్కూల్లో ఈరోజు మొక్కలు నాటడం జరిగింది. దీనిలో భాగంగా గ్రామ సర్పంచి ఆలూరి సంపత్, మండల విద్యాధికారి చిందం మొగిలి మరియు విద్యార్థుల యొక్క తల్లులు పాల్గొని సుమారుగా 100 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సహకరించిన కోటపల్లి ఫారెస్ట్ అధికారులకు, గ్రామ పంచాయితీ సిబ్బందికి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృతజ్ఞతలు తెలుపుతూ అమ్మ ప్రాణం పోస్తే చెట్టు ప్రాణ వాయువును ఇస్తుంది అని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ నేడు నాటిన మొక్కలు రేపటి స్వచ్ఛమైన కలుషితం లేని వాతావరణానికి సోపానాలు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలులో వశిష్ట స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్22 :** ఈనెల 20వ తారీకు ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా సోమగూడెం త్రినేత్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి 6వ రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు గాను పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోట్కపల్లి వశిష్ట స్కూల్ కి చెందిన డ్రాగన్స్ కుంగ్ ఫు లో శిక్షణ పొందిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించారు.వీరు జూనియర్స్ గ్రూప్ లో నాన్ చాక్ కాటాస్ ప్రదర్శించి గోల్డ్ మెడలు సాధించారు. వీరిలో దుగ్యాల అభిసన్య , గజ్జి శాన్వి , బోగె ఆధ్యశ్రీ, ఇండివిజల్ నాన్ చాక్ కటస్ విభాగంలో శ్రీపతి మోక్ష ,గోల్డ్ మెడలు సాధించారు.వీరిని ప్రిన్సిపాల్ మ్యాడగొని కిషన్, అధ్యాపక బృందం, డ్రాగన్స్ కుంగ్ - ఫు గ్రాండ్ మాస్టర్ కిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అక్షర సమీక్ష డిజిటల్ దినపత్రిక డైరెక్టర్ కొండిల్ల సదానందం పలువురు గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# పరిశోధనతో డాక్టరేట్

వెంగన్నపేట బిడ్డకు అరుదైన గౌరవం

తల్లిదండ్రులకు పట్టా అంకితం చేసిన డా. గాంధీబాబు



**పోరు తెలంగాణ సత్తుపల్లి ప్రతినిధి :** తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామానికి చెందిన డా. ఎస్. గాంధీబాబు పరిశోధన రంగంలో విశేష ప్రతిభ కనబరిచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు ఉన్నత విద్యలో సాధించిన ఈ ఘనత పట్ల వెంగన్నపేట గ్రామస్తులు, బంధుమిత్రులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ గాంధీబాబును అభినందించారు. పరిశోధన పట్ల ఆసక్తితో నిరంతరం శ్రమించిన గాంధీబాబు తన విద్యా ప్రయాణంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ డాక్టరేట్ స్థాయికి చేరుకున్నారు. పట్టా అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విద్యాభ్యాసం, పరిశోధనలో తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం, సహకారం ఎంతో కీలకమని అన్నారు. తనకు లభించిన డాక్టరేట్ పట్టాను తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు డా. గాంధీబాబు తెలిపారు. వారి ఆశీస్సులు, కుటుంబ సభ్యులు, గురువులు అందించిన ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని అన్నారు.వెంగన్నపేట వంటి గ్రామీణ ప్రాంతం నుంచి ఉన్నత విద్యలో రాణించి డాక్టరేట్ సాధించడం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. గాంధీబాబు మరిన్ని పరిశోధనలు చేపట్టి విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# రోడ్డు యాక్సిడెంట్ కేసు నమోదు



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ- పినపాక నియోజవర్గ ప్రతినిధి- వల్లెపోగు రాము) బూర్గంపాడు సెప్టెంబర్ 22:-** ఈరోజు మధ్యాహ్నం ముసలిమడుగు గ్రామానికి చెందిన గడ్డం సత్యం వయసు 55 సంవత్సరాలు తన మోటార్ సైకిల్ పై వెనకాల పవన్ కుమార్ అనే వ్యక్తిని కూర్చోబెట్టుకొని లక్ష్మీపురం వైపు వస్తుండగా సుమారు 02:15 గంటలకు నయారా బంకు వద్దకు వచ్చేసరికి ఎదురుగా ఒక లారీ డ్రైవర్ దానిని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ సత్యం మోటార్సైకిల్ ని గుద్దగా, బండితో సహా అతని తల లారీ టైర్ కింద పడి అక్కడికక్కడే చనిపోయినాడు. వెనకాల కూర్చున్న పవన్ కుమార్ కి గాయాలైనవి.ఇట్టి సంఘటనపై మృతుని కుమారుడు గడ్డం ఆనంద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పిడుగుపాటుకు రైతు మృతి

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు గ్రామానికి చెందిన జంగా సుధాకర్ రెడ్డి ( 65) తన పొలంలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లారు మధ్యాహ్నం ఒక్కసారిగా ఉరుముల మెరుపులతో భారీ వర్షం కురిసింది పొలంలో ఉన్న సుధాకర్ రెడ్డి సమీపంలో పిడుగు పడడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరుగా విలపించారు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..



# ఫారెస్ట్ ప్లాంటేషన్‌లో వ్యక్తిపై కత్తులతో దాడి నలుగురు అరెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ -పినపాక నియోజవర్గ ప్రతినిధి- వల్లెపోగు రాము)కరకగూడెం సెప్టెంబర్ 22 :-** మండలం పరిధిలో అశ్వాపురంపాడు గ్రామ శివారులోని ఫారెస్ట్ ప్లాంటేషన్ వద్ద ఈ నెల 19న వజ్జా భీమరాజుపై కత్తులతో దాడి చేసిన కేసులో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వెంకటేశ్వరరావు, ఎస్సై పి.వి.ఎన్. రావు తెలిపారు. మంగళవారం కరకగూడెంలో ఏర్పాటుచేసిన ప్రెస్మీట్లో వారు మాట్లాడుతూ అశ్వాపురంపాడు గ్రామానికి చెందిన వజ్జా భీమరాజు పశువులను మేపేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లగా, అతడిని వెంబడించిన నిందితులు కత్తులతో మెడ, తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు . ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు కోవాసి బాలకృష్ణ, పోడియం విజయ్, కోవాసి సంతోష్, పోడియం మంగయ్యలను అదుపులోకి తీసుకున్నామన్నారు. గతంలో తమ గ్రామానికి పెద్దమనిషిగా ఉన్న వెంకటేశ్వర్లు హత్యకు భీమరాజే కారణమని భావించిన నిందితులు వెంకటేశ్వర్లు జైలు నుంచి విడుదలైన అనంతరం భీమరాజుపై దాడికి పథకం వేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు .

# విద్యుత్ పొదుపే ఆర్థిక మదుపు

బిల్లుతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు....



**పోరు తెలంగాణ సెప్టెంబరు 22 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించడంతో పాటు కుటుంబ ఆర్థిక ప్రయోజనం, విద్యుత్ వ్యవస్థ స్థిరత్వం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని కుమురం భీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. ప్రతి కుటుంబం రోజువారీ వినియోగంలో చిన్నచిన్న పొదుపు చర్యలు పాటిస్తే సమష్టిగా విద్యుత్ డిమాండ్‌ను తగ్గించవచ్చన్నారు. అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు వెంటనే ఆఫ్ చేయడం, ఏసీని అవసరమైనప్పుడే వినియోగించడం, ఏసీ ఉష్ణోగ్రతను 24 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువగా ఉంచడం, గీజర్లు, ఇస్త్రీ పెట్టెల వంటి అధిక విద్యుత్ వినియోగ పరికరాలను అవసరమైన సమయానికే ఉపయోగించడం ద్వారా విద్యుత్ ఆదా చేయవచ్చన్నారు. ఉపయోగంలో లేని పరికరాలను స్టాండ్‌బైలో ఉంచకుండా పూర్తిగా స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. కొత్త విద్యుత్ పరికరాలు కొనుగోలు చేసేటప్పుడు బీఈఈ నక్షత్ర రేటింగ్‌ను పరిశీలించాలని, పగటిపూట సహజ కాంతి, ఇళ్లలో సహజ గాలి ప్రసరణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఒక కుటుంబం రోజుకు రెండు యూనిట్ల విద్యుత్ ఆదా చేస్తే నెలకు సుమారు 60, సంవత్సరానికి సుమారు 730 యూనిట్లు ఆదా చేయవచ్చన్నారు. "పొదుపు చేసిన ప్రతి యూనిట్ విలువైనదే. విద్యుత్ పొదుపును రోజువారీ జీవనశైలిలో భాగం చేసుకోవాలి" అని ఎస్ఈ ఉత్తమ్ జాడే సూచించారు.

## టైలరింగ్ కోర్స్ పూర్తి చేసుకున్న శిక్షకులకు సర్టిఫికెట్లు అందజేసిన స్వయం ఉపాధి సంస్థ




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో టైలరింగ్ కోర్స్ పూర్తి చేసుకున్న 22 మంది మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కల్పన ధ్యేయంగా ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భారత ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కలిగిన సాపియా అనలిటిక్స్,సక్షమ్,నోడల్ ఏజెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ శిక్షణ తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని స్వయం ఉపాధి పొందేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని లబ్ధిదారులు ప్రత్యేక హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ రామ్ రాజ్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి కార్యదర్శి శ్రీనివాస్, భూమారెడ్డి, సంస్థ ప్రతినిధులు, టీ జీ ఏరియా మేనేజర్ సౌజన్య, శిక్షకులు,అభ్యర్థులు పాల్గొన్నారు.

# అడలో ఆయుర్వేద దినోత్సవం

ఉచిత వైద్య శిబిరం, విద్యార్థులకు యోగా శిక్షణ.....





**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అడలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుర్వేదమే సంపూర్ణ ఆరోగ్యం నినాదంతో ఈ నెల 21, 22, 23 తేదీల్లో మూడు రోజుల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. రెండో రోజు శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డా. యు. వెంకటేష్, డా. శిల్పా మోహన్ వైద్య సేవలు అందించారు. ప్రపంచ వైద్య విధానానికి నాంది మన ఆయుర్వేదమేనని డా. వెంకటేష్ పేర్కొన్నారు. శిబిరంలో భాగంగా రెండో రోజు అడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యోగాసనాలు, ధ్యానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆయుష్ వైద్య విధానాలు, యోగా, ధ్యానం, ఆయుష్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాదవ్ అరవింద్ నాయక్, పాఠశాల సిబ్బంది ఆయుష్ ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ములసాలలో పిడుగుపాటు 25 గొర్రెలు మృతి



**పోరు తెలంగాణ,పెద్దపల్లి, సెప్టెంబర్ 22 :** పెద్దపల్లి మండలంలోని ములసాల గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. బోయిని సదయ్య, కాసు నరేష్‌కు చెందిన గొర్రెల మందపై పిడుగు పడటంతో సుమారు 25 గొర్రెలు మృతి చెందాయి. ఒక్కసారిగా పిడుగు పడటంతో గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనతో బాధిత గొర్రెల యజమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు...

# ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి యాప్‌లో నమోదు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు





**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 22, 2026:** జిల్లాలో ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న గోదాములు, ఇతర నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకళలతో కలిసి ఎస్‌డబ్ల్యుసి గోదాముల మేనేజర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో గుర్తించి, వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా అవసరమైన నిల్వ స్థలాలను గుర్తించి అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సిఎంఆర్ డెలివరీలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించి జిల్లా సహకార అధికారి కరుణాకర్, జిల్లా సహకార మార్కెటింగ్ మేనేజర్ ప్రమోద్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, మేనేజర్ లతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, మెప్మా, డి.సి.ఎం.ఎస్. ప్రతినిధులతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎత్తైన, చదునుగల ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు అందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. తేమశాతం, ఇతర నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని, ధాన్యం తీసుకువచ్చిన రైతుల వద్ద ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓ పి ఎం ఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కౌలు రైతు ధ్రువీకరణ పత్రం ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ఎా అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం సమయములో తేమ శాతం, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాద్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబశీదిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో సిఎస్‌సి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ఘాట్ సందర్శించిన సబ్ కలెక్టర్ చంద్రయ్య



**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 22 :** లక్షెట్టిపేట మున్సిపాలిటీలో మంగళవారం రోజున గోదావరి ఘాట్ సందర్శించిన సబ్ కలెక్టర్ చంద్రయ్య. గణేష్ నిమర్జనాలకు ఏర్పాట్లు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు నిమర్జనానికి కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేయాలని సూచించారు గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు.గజ ఈతగాలను మత్స్యకారులను అందుబాటులో ఉండాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దిలీప్ కుమార్.మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్. ఎస్సై సురేష్. మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి. వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి. 13వ వార్డు కౌన్సిలర్ బిరుదుల సత్యనారాయణ.7వ వార్డ్ కౌన్సిలర్ బోడ రాజేంద్రప్రసాద్. ఇతర కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబెర్స్ తదితర అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## నెట్‌వర్క్ సమస్య పరిష్కారానికి చర్యలు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** సిర్పూర్ నియోజకవర్గంలోని మాలిని, మేడిపల్లి గ్రామపంచాయతీల ప్రజలు ఎదుర్కొంటున్న మొబైల్ నెట్‌వర్క్, సిగ్నల్ సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సమస్యపై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బి. అదితి హైదరాబాద్‌లో బిఎస్ఎన్ఎల్ స్టేట్ హెడ్ రత్నకుమార్‌తో పాటు జియో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన అధికారులు సాంకేతిక సమస్యలను పరిశీలించి నెలాఖరులోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన బి. అదితికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాలిని, మేడిపల్లిలో నెట్‌వర్క్ సమస్య పరిష్కారానికి బీఎస్ఎన్ఎల్ స్టేట్ హెడ్ రత్న కుమార్ హామీ



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** సిర్పూర్ నియోజకవర్గం కాగజ్‌నగర్, సిర్పూర్ మండలాల పరిధిలోని మాలిని, మేడిపల్లి గ్రామపంచాయతీల్లో నెట్‌వర్క్, సిగ్నల్ సమస్యపై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బి. ఆదిత హైదరాబాద్‌లో బీఎస్ఎన్ఎల్ స్టేట్ హెడ్ రత్నకుమార్‌ను, జియో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆయా గ్రామపంచాయతీల్లో మొబైల్ టవర్లు ఉన్నప్పటికీ సరైన సిగ్నల్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నెట్‌వర్క్ సరిగా పనిచేయకపోవడంతో ఫోన్ కాల్స్, ఇతర కమ్యూనికేషన్ సేవలకు అంతరాయం ఏర్పడుతోందని వివరించారు. సమస్యకు గల కారణాలను పరిశీలించి సాంకేతిక లోపాలను పరిష్కరిస్తామని, ఈ నెలాఖరులోపు అవసరమైన చర్యలు తీసుకుని గ్రామాల్లో నెట్‌వర్క్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూస్తామని బీఎస్ఎన్ఎల్ స్టేట్ హెడ్ రత్నకుమార్ హామీ ఇచ్చారు. బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద పనులు కూడా ప్రారంభమయ్యాయి.

## వేలాల ప్రభుత్వ పాఠశాల లో అల్పాహార కార్యక్రమం



**పోరు తెలంగాణ,మంచిర్యాల జిల్లా,సెప్టెంబర్ 22 :** జైపూర్ మండలం,వేలాల లో తేదీ 22-09-2026, మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం ఘనంగా ఎవి.ఖ. శారద ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ శ్రీమతి దేగ స్వప్న నగేష్ రిబ్బన్ కట్ చేసి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ - విద్యార్థులకు ఉదయాన్నే పోషకాహారం అందించడం వల్ల చదువుపై శ్రద్ధ పెరుగుతుందని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని అన్నారు. పిల్లలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రాకేష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెంచికల్‌పేట్‌లో రాస్తారోకో

రహదారిపై ముళ్ళ పొదల తొలగింపునకు డిమాండ్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,పెంచికల్‌పేట్ మండలం పరిధిలో పెంచికల్‌పేట్-బెజ్జూర్ ప్రధాన రహదారిపై లోడ్‌పల్లి గ్రామ సమీపంలో విద్యార్థులు, ఆటో యూనియన్ సభ్యులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. రహదారికి ఇరువైపులా ముళ్ళ పొదలు, గడ్డి విపరీతంగా పెరిగి రోడ్డు కనిపించకుండా పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు, ఆటోలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరోపించారు. వెంటనే ముళ్ళ పొదలు తొలగించి రహదారిని శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.

## ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో డీడీ జాదవ్ అంబాజీ ఆకస్మిక తనిఖీలు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ మంగళవారం విస్తృతంగా పర్యటించి ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కంచన్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం, వసతి, భోజనం, విద్యా సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ముల్లగూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులు, గ్రామస్థులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మహాగావ్ స్కూల్ కాంప్లెక్స్‌లో జైనూర్, మహాగావ్, కంచన్‌పల్లి పరిధిలోని ఉపాధ్యాయులతో సమావేశమై ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై సమీక్షించారు. స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్ వంటి సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా పరిశీలించి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఏటీడీఓ శ్రీనివాస్, పీఎంఆర్సీ ఏసీఎంఓ పూర్కా ఉద్దవ్, మహాగావ్-జైనూర్-కంచన్‌పల్లి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో 24 గొర్రెలు మృతి



**పోరు తెలంగాణ పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా ములసాల గ్రామంలో పిడుగుపాటుకు 24 గొర్రెలు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటనలో గొర్రెలను కోల్పోయిన బాధిత కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ కోరినారు మూగజీవాలను కోల్పోయిన కుటుంబాల బాధను ప్రభుత్వం గుర్తించి, వారికి అండగా నిలవాలి.

# వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుపుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 22, 2026:** వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రజలందరూ మతసామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్సెట్టిపేట మండలంలోని గూడెం, ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, ఎస్.ఐ., మండల పంచాయతీ అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రాంతాలలో భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలు, నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, పారిశుధ్య నిర్వహణ, బారికేడింగ్, రహదారుల శుభ్రత, త్రాగునీటి సౌకర్యం, వాహనాల రాకపోకల నిర్వహణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో విగ్రహాలను సురక్షితంగా నీటిలోకి తరలించేందుకు ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ల బృందాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



అత్యవసర పరిస్థితులలో తక్షణమే స్పందించేలా అవసరమైన సిబ్బంది, రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రివేళలలో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాట్లను పూర్తి చేయాలని, క్రేన్లు పనిచేసే స్థితిలో ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని, ప్రజలు, భక్తులు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన బారికేడ్లు, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రక్రియ అనంతరం వ్యర్థాలు, పూజా సామగ్రి తదితరాలను వెంటనే తొలగించేలా పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నిమజ్జన పాయింట్ల వద్ద పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని



సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, వాహనాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, రాకపోకల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వీఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 31 రకాల ప్రసాదాలతో శ్రీ సూర్య గణేష్ మండలి ప్రత్యేకత

### నౌగాం బస్తీలో భక్తిశ్రద్ధలతో వినాయకుడికి నైవేద్యం.....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కాగజ్నగర్ పట్టణంలోని నౌగాం బస్తి వద్ద శ్రీ సూర్య గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ఏకంగా 31 రకాల వెరైటీ ప్రసాదాలను తయారు చేసి నైవేద్యంగా సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రకాల సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు, తీపి పదార్థాలు, ఇతర ప్రసాదాలను భక్తులు ఎంతో భక్తితో సిద్ధం చేసి స్వామివారికి సమర్పించారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించే శ్రీ సూర్య గణేష్ మండలి ఈసారి కూడా వినూత్నంగా కార్యక్రమాలను చేపట్టింది. 31 రకాల ప్రసాదాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గణపతి విగ్రహం ముందు అలంకరించి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించి



భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఒకే వేదికపై 31 రకాల ప్రసాదాలను ఏర్పాటు చేయడంతో నౌగాం బస్తి ప్రజలు, భక్తులు ఆసక్తిగా వీక్షించారు. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రాకతో మండలి ప్రాంగణం సందడిగా మారింది. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని మండలి సభ్యులు ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగాలని కోరుకున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండలి సభ్యులు ఏర్పాట్లు చేశారు. శ్రీ సూర్య గణేష్ మండలి సభ్యులు మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను భక్తి, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించడమే తమ లక్ష్యమని తెలిపారు. అందులో భాగంగానే ఈసారి 31 రకాల ప్రసాదాలను తయారు చేసి వినాయకుడికి నైవేద్యంగా సమర్పించినట్లు పేర్కొన్నారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య గణేష్ మండలి సభ్యులు, యువత, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు 31 రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు.

### జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్‌ను పకడ్బందీగా

# అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పోరు తెలంగాణ న్యూస్// పెద్దపల్లి :** భారత్ పశుధన్ పోర్టల్‌లో ప్రతి పశువుకు సంబంధించిన సమగ్ర వివరాలు నమోదు చేయాలి 12 అంకెల ప్రత్యేక బార్‌కోడ్ చెవి ట్యాగ్ ద్వారా పశువులకు డిజిటల్ గుర్తింపు కల్పించాలి గత నెల నుంచి నేటి వరకు జరిగిన పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలు, వి.బి.జి.వై.ఆర్.ఎ. (VBGYRA) సేవలపై సమగ్ర సమీక్ష ప్రతి మండలంలో రైతులకు లబ్ధి చేకూర్చేలా కనీసం 5 ప్రత్యేక పనులను చేపట్టాలని ఆదేశం పెద్దపల్లి//పెద్దపల్లి జిల్లాలో జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ (చీఱావీ)ను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, గత నెల ఆగస్టు 18వ తేదీ నుండి నేటి వరకు పశుసంవర్ధక శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ సేవలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రొజెక్టర్ ద్వారా వివిధ అంశాలపై సవివరంగా సమీక్షించారు. ముఖ్యంగా గ్రామాల్లోని రైతులకు ప్రత్యక్షంగా లాభం చేకూర్చే వి.బి.జి.వై.ఆర్.ఎ. (ఎదీ౯–=ూ) సంబంధిత సేవలను, ఇతర సంక్షేమ కార్యకలాపాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి మండల పరిధిలోనూ రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా కనీసం 5 విభిన్న పనులను/కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ (చీఱావీ) అమలును భారత్ పశుధన్ పోర్టల్ మొబైల్ యాప్ ద్వారా మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పశువుకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కల్పించేలా 12 అంకెల బార్‌కోడ్‌తో కూడిన చెవి ట్యాగ్‌ను ఏర్పాటు చేసి, దానిని యజమాని ఆధార్, మొబైల్ నంబర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. పశువుల జాతి, వయస్సు, లింగం, పుట్టిన తేదీ, మరణం, పాల ఉత్పత్తి, గర్భధారణ తదితర సమగ్ర వివరాలను భారత్ పశుధన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. పశువుల క్రయవిక్రయాలు జరిగినప్పుడు వాటి కదలికలను సంబంధిత ట్యాగ్ ఐడీకి లింక్ చేయాలని, ప్రతి పశువుకు అందించే వ్యాక్సినేషన్, వైద్య చికిత్స, కృత్రిమ గర్భధారణ, గర్భ నిర్ధారణ వంటి అంశాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు.గొర్రెలు, మేకల మంద నిర్వహణ, వ్యాక్సినేషన్, కుక్కల నియంత్రణకు సంబంధించిన యానిమల్ బర్త్ కంట్రోల్ (ూదీజ) కార్యక్రమం, వ్యాధుల పర్యవేక్షణ, పశు సంవర్ధక శాఖ మౌలిక వసతుల మ్యాపింగ్ వివరాలను కూడా యాప్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా, మండల స్థాయిలో అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీలు సమన్వయంతో పనిచేసి, చీఱావీ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి డా. వేణు గోపాల్ రావు, ఇంచార్జ్ డి.పి.ఓ. శ్రీమాల, మండల పశు వైద్య అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో నిమజ్జన శోభాయాత్రకు ఏర్పాట్లు: రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



**పోరు తెలంగాణ న్యూస్// రామగుండం :** పెద్దపల్లి//రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో 41 నిమజ్జన ప్రదేశాలను ఏర్పాటు చేశారు. గోదావరి బ్రిడ్జి, గూడెం బ్రిడ్జి, గోదావరి పుష్కర ఘాట్,లక్షెట్టిపేట, గౌతమేశ్వర టెంపుల్, మంచిర్యాల,ఇంటెక్ వెల్,సీతారాంపల్లి, గోదావరి ప్రవాహ ప్రాంతాలు,బెల్లంపల్లి పోచమ్మ చెరువు, చెన్నూరు పెద్దచెరువు, సాలిగాం ప్రాజెక్టు, సల్వాల వాగు తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహించనున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు,ఫ్లడ్ లైట్లు,క్రేన్లు, ప్లాట్‌ఫారాలు, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నారు. అన్ని నిమజ్జన ప్రాంతాలను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నారు.నిమజ్జన శోభాయాత్రను డ్రోన్ కెమెరాలతో కూడా పర్యవేక్షిస్తారు. ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడినా, శోభాయాత్రలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగినా వెంటనే చర్యలు తీసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గణేష్ ఉత్సవ కమిటీలు వీలైనంత త్వరగా పూజా కార్యక్రమాలను ముగించి,వెలుతురు ఉన్న సమయంలోనే విగ్రహాలను జాగ్రత్తగా నిమజ్జన ప్రదేశాలకు తరలించాలని సీపీ సూచించారు. శోభాయాత్రలో చిన్నారులు, మహిళలు పాల్గొన్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ట్రాక్టర్లు,లారీలు,ఇతర వాహనాలపై ప్రయాణించే చిన్నారులు ప్రమాదాలకు గురికాకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలను ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని సీపీ కోరారు. నిమజ్జన శోభయాత్ర సందర్భంగా డీజేలు వినియోగించడం, బాణాసంచా కాల్చడం నిషేధం అని తెలిపారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమం మతసామరస్యానికి ప్రతీకగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

## మొండికుంట రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్, ఆర్ఐ

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి- వల్లెపోగు రాము)అశ్వాపురం సెప్టెంబర్ 22:-** మొండికుంట గ్రామంలో రామాలయం వద్ద నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వాపురం తాసిల్దార్ సూర్య ప్రకాష్, ఆర్ ఐ లీలావతి,వరసిద్ధి వినాయకుడి ప్రత్యేక పూజలో పాల్గొని, అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు సందర్భంగా స్థానిక సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇంటిలిజెన్సీ ఎస్ఐ కాసరపాద శ్రీనివాస్, ఉప సర్పంచ్ చల్లమల్ల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాణిక్‌గూడలో కుడి కాలువ పనులపై విచారణకు డిమాండ్



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 22: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మాణిక్‌గూడ గ్రామంలో కొమురం భీం ప్రాజెక్టు కుడి కాలువ మరమ్మతుల పనులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని మాజీ ఎంపీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మీడియం బాపూరావు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో మరమ్మతు పనులను ప్రజా సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువ మట్టి కొట్టుకుపోయి సీసీ రోడ్డు దెబ్బతిన్నట్లు తెలిపారు. పనుల నాణ్యత, ఖర్చులపై అధికారులు సమగ్రంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు కె.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు డిఎస్పి కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దోసపాటి పిచ్చేశ్వరరావు




**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము) మణుగూరు సెప్టెంబర్ 22:-** మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం వారి కార్యాలయంలో తిరుపతి ప్రసాదం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ కె టి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చే శ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆ భద్రాచల సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో, ప్రజలకు మరెన్నో సేవలు చేయటానికి వారికి శక్తిని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలేజీకి వెళ్లిన బీటెక్ విద్యార్థిని అదృశ్యం

### యువకుడిపై అనుమానం.. పోలీసులకు తల్లి ఫిర్యాదు

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 22(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** కాలేజీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన బీటెక్ విద్యార్థిని అదృశ్యమైన ఘటన పాల్వంచ మండల పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన సుజాత కుమార్తె బిందు (21) పాల్వంచలోని కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. ఈ నెల 19న ఉదయం సుమారు 10 గంటల సమయంలో ప్రాక్టికల్స్ ఉన్నాయని, కాలేజీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కాలేజీతో పాటు స్నేహితులు, బంధువుల వద్ద ఆరా తీశారు. ఆమె కాలేజీకి రాలేదని తెలియడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన రామసామి కుమారుడు వెంకటేశ్వర్లు (25)పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. తమ కుమార్తెను అతడే తీసుకెళ్లి ఉండవచ్చని పేర్కొంటూ బిందు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన యువతి వివరాలు: బిందు వయస్సు 21 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5.1 అడుగులు. తెలుపు రంగు, తెలుగు, ఇంగ్లీష్ భాషలు మాట్లాడగలదని కుటుంబ సభ్యులు తెలిపారు. యువతికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పాల్వంచ పట్టణ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. అదృశ్యమైన యువతి ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం

### గట్టాయిగూడెం--2 అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ్ మహా కార్యక్రమం

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 22(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తల్లులు, చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. వెంగళరావునగర్ ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోని గట్టాయిగూడెం--2 అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సెక్టార్ సూపర్‌వైజర్ ఆర్. నాగమణి అధ్యక్షతన పోషణ్ మహా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచందన్ సహకారం అందించారు. రామచంద్ర డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ వంకదారు నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు. పాల్వంచ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ప్రసన్న పాల్గొని కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. సున్నా నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని, తక్కువ బరువుతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం వివిధ రకాల పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. గర్భిణులకు శ్రీమంతాలు, ఆరు నెలలలోపు చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి. సౌభాగ్యం, సుగుణవాణి, కాల్వ కళావతి, నాగమణి, గీత, జి. ప్రమీల, కుమారి, ఝాన్సీతో పాటు గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

### డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 22(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్‌కుమార్, సీఐ కె. సతీష్, టౌన్ ఎస్ఐ టి. నాగరాజు సూచించారు. నిమజ్జన ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టమ్‌కు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసుల నిబంధనలు, శబ్ద పరిమితులకు లోబడి సౌండ్ బాక్సులు లేదా బ్యాండ్‌ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. నిమజ్జన ఊరేగింపును పోలీసుల సూచించిన మార్గాల్లోనే నిర్వహించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. నిర్వాహకులు, యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.